http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఆదివారం 9 నవంబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 8    వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను


ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచార బరిలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ బలగాలు
- ముందుండి నడిపిస్తున్న ఆయా పార్టీల అగ్రనేతలు
- మంత్రివర్గం మొత్తాన్ని మోహరించిన కాంగ్రెస్
- ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సీఎం రేవంత్
- బీజేపీకి అంతా తానై నడిపిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- బీఆర్ఎస్ ప్రచారాన్ని భుజాన వేసుకున్న కేటీఆర్

# పతాకస్థాయికి చేరిన ప్రచారం

**మూడు జాతీయ పార్టీలు ప్రతి ఒక్క ఓటర్‌ను కలిసేందుకు ప్రయత్నాలు**




**హైదరాబాద్:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచార పర్వంలో ప్రధాన రాజకీయ పక్షాలు తమ పార్టీ యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో మోహరించడంతో నియోజకవర్గం యుద్ధ క్షేత్రాన్ని తలపిస్తోంది. ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, మాజీ మంత్రులు వివిధ పార్టీల తరపున ప్రచార యుద్ధాన్ని ముందుండి నడిపిస్తున్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఉప ఎన్నిక ఫలితాన్ని జీవన్మరణ సమస్యగా భావిస్తున్నాయి. ప్రచార పర్వం క్లైమాక్స్‌కు చేరటంతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలను ముమ్మరం చేశాయి. ఆదివారం సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగియనుంది. దీంతో ప్రచార పోరు చివరి నిమిషం వరకు కొనసాగించేలా షెడ్యూల్‌ను సిద్ధం చేసుకున్నాయి. తమ రెండేళ్ల పాలనను చూపుతూ బీఆర్ఎస్ సిట్టింగ్ సీటును కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ సర్వశక్తులూ ఒడ్డుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా కాంగ్రెస్ ప్రచారాన్ని భుజాన వేసుకొని క్షేత్రస్థాయిలో పార్టీ నేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు. రెండేళ్ల పాలనలో అమలు చేసిన మహాలక్ష్మి, గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత్ విద్యుత్, సన్న బియ్యం వంటి పథకాలను బలంగా ప్రచారం చేస్తోంది. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య దోస్తీ, మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి, ఫోర్త్ సిటీ వంటి అంశాలను కాంగ్రెస్ నేతలు పదే పదే ప్రస్తావిస్తున్నారు. ప్రతి ఓటర్‌ను చేరుకునేలా 14 మంది మంత్రులు, 35 మంది ఎమ్మెల్యేలు, పలువురు ఎంపీలు గడపగడపకూ వెళ్లి ప్రచారం చేస్తున్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, తుమ్మల, వాకిటి శ్రీహరి, శ్రీధర్‌బాబు, లక్ష్మణ్, కొండా సురేఖ, దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్‌కు డివిజన్లవారీగా ప్రచారం, సమన్వయ బాధ్యతలు అప్పగించారు. సోషల్ ఇంజనీరింగ్ పేరిట యాదవులు, ఎస్సీలు, ముస్లిం, రెడ్డి, కమ్మ సామాజికవర్గం ఓటర్లపై కాంగ్రెస్ ఫోకస్ చేసినట్లు ప్రచార శైలిని బట్టి తెలుస్తోంది.

కమ్యూనిస్టు, ఎంఐఎం, తెలంగాణ జన సమితి పార్టీలు కూడా కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేస్తున్నాయి. కమల వికాసానికి కిషన్‌రెడ్డి వ్యూహాలు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోనే జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉండటంతో ఉప ఎన్నిక ప్రచారాన్ని బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గతంలో మాగంటి గోపీనాథ్‌పై పోటీ చేసి మూడో స్థానానికి పరిమితమైన లంకల దీపక్‌రెడ్డినే ఈసారి కూడా బరిలో నిలిపింది. ఏపీలో ప్రభుత్వ భాగస్వాములుగా ఉన్న టీడీపీ, జనసేన కూడా బీజేపీకి మద్దుతు పలుకుతున్నాయి. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి - మిగతా3లో

# ఎన్నికల సంఘాన్ని బీజేపీ ప్రభావితం చేస్తోంది



- జూబ్లీహిల్స్‌లో పక్క నియోజకవర్గాల ఓటర్లను చేర్చారు: మహేశ్ కుమార్ గౌడ్
- ఈసీని గుప్పెట్లో పెట్టుకుని బీజేపీ అవకతవకలకు పాల్పడుతోందని విమర్శ
- మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో జనాభిప్రాయం ప్రకారం ఫలితాలు రాలేదన్న మీనాక్షి

**హైదరాబాద్**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పక్క నియోజకవర్గాల ఓటర్లను చేర్చారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఈసీని గుప్పెట్లో పెట్టుకుని బీజేపీ అవకతవకలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. దీనిని రాహుల్ గాంధీ ఇదివరకే ఆధారాలతో సహా నిరూపించారని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కలిసి ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సంఘాన్ని బీజేపీ ప్రభావితం చేస్తోందని ఆరోపించారు. హర్యానాలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అందరూ భావించారని, కానీ అక్కడ బీజేపీ గెలుపొందిందని గుర్తు చేశారు. హర్యానాలో 25 లక్షల నకిలీ ఓట్లు ఉన్నాయని, ఒకే మహిళ ఫొటోతో వంద ఓట్లు ఉన్నాయని ఆరోపించారు. ఇతర రాష్ట్రాలలోని వ్యక్తులను సైతం ఓటర్లుగా చేర్చినట్లు తెలిపారు. బీహార్‌లో తమకు బలం లేని చోట బీజేపీ ఓట్లను - మిగతా3లో



**మేం ల్యాప్ టాప్స్ ఇస్తే.. వారు గన్స్ ఇస్తున్నారు**

- బీహార్‌కు స్టార్టప్‌లు అవసరం.. 'హ్యాండ్స్ అప్' గ్యాంగ్ కాదు
- ఆర్జేడీ, ఇతర ప్రతిపక్ష పార్టీల టార్గెట్‌గా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ప్రధాని మోదీ
- రాష్ట్ర యువతను గూండాలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు
- జంగిల్ రాజ్ అంటే 'తుపాకులు, క్రూరత్వం, అవినీతి, శత్రుత్వం'

# ప్రజల దృష్టి మరల్చేందుకే నాపై రేవంత్ రెడ్డి ఆరోపణలు

- ఎన్నికల హామీల అమలులో రేవంత్ విఫలమయ్యారన్న కిషన్ రెడ్డి
- హైకమాండ్‌కు భయపడే కేసీఆర్‌పై చర్యలు తీసుకోవటం లేదని ఆరోపణ
- తెలంగాణ అభివృద్ధిపై చర్చకు రావాలని రేవంత్, కేసీఆర్‌కు సవాల్



**హైదరాబాద్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే ప్రజల దృష్టిని మరల్చడానికి తనపైన, బీజేపీపైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు? ఆ హామీలను ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలి. ఆ విషయం పక్కన పెట్టి బీఆర్ఎస్, బీజేపీ కలిసిపోయాయని నిరాధారమైన - మిగతా3లో



## మహారాష్ట్రలో భారీ కుంభకోణం

- రూ. 200 కోట్ల విలువైన భూమిని రూ. 3 కోట్లకే దక్కించుకున్న మంత్రి!
- మంత్రి ప్రతాప్ సర్‌నాయక్‌పై ప్రతిపక్షాల ఆరోపణలు
- భయాందర్‌లో నాలుగు ఎకరాల భూమిని తక్కువధరకే కొనుగోలు చేశారని కాంగ్రెస్ నాయకుడి ఆరోపణ
- ఎలాంటి ఫిర్యాదులు రాలేదన్న రెవెన్యూ మంత్రి

# కిషన్ రెడ్డిది, రేవంత్ రెడ్డిది ఫెవికాల్ బంధం

- ఓటుకు నోటు కేసులో ఈడీ కేసు ఉంటే ఎందుకు విచారణ జరగడం లేదు
- బీహార్ ఎన్నికలకు డబ్బులు పంపుతున్నారని ఢిల్లీలో భట్టి విక్రమార్క ఇంట్లో ఐటీ రైడ్లు జరిగాయి
- పొంగులేటి ఇంట్లో ఈడీ రైడ్స్ ఐతే ఎందుకు చెప్పలేదు
- ఈడీ ఎందుకు పొంగులేటిపై ప్రెస్ స్టేట్‌మెంట్ ఇవ్వలేదు
- మందిని తొక్కడం.. మాట తప్పడం రేవంత్ రెడ్డి నైజం : హరీశ్‌రావు
- రేవంత్ రెడ్డి తన అసమర్థతను చెప్పకనే చెప్పుకున్నాడు
- రెండు సంవత్సరాల రేవంత్ రెడ్డి పాలనలో చేసిందేమీ లేక గత కాంగ్రెస్ పాలనలో చేసింది చూసి ఓటు వేయాలని అడిగాడు



**హైదరాబాద్**

దొంగే దొంగ అన్నట్టుంది రేవంత్ రెడ్డి తీరు.. కిషన్ రెడ్డిది, రేవంత్ రెడ్డిది ఫెవికాల్ బంధం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఓటుకు నోటు కేసులో ఈడీ కేసు ఉంటే ఎందుకు విచారణ జరగడం లేదు. బీహార్ ఎన్నికలకు డబ్బులు పంపుతున్నారని ఢిల్లీలో భట్టి విక్రమార్క ఇంట్లో ఐటీ రైడ్లు జరిగాయి. గుర్గావ్‌లో భట్టి విక్రమార్క ఇల్లు, ఆయన అత్తగారిల్లు ఉంది. ఈ విషయం ఎందుకు బయటకు రాలేదు. బీజేపీకి కాంగ్రెస్ పార్టీకి మధ్యలో ఉన్న ఒప్పందం ఏమిటి? పొంగులేటి ఇంట్లో ఈడీ రైడ్స్ ఐతే ఎందుకు చెప్పలేదు. ఈడీ ఎందుకు పొంగులేటిపై ప్రెస్ స్టేట్‌మెంట్ ఇవ్వలేదు. బీజేపీతో అంటకాగింది - మిగతా3లో



## డిసెంబర్ 1 పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

- మొత్తం 19 రోజులు సమావేశాలు కొనసాగుతాయి.
- ప్రభుత్వ సిఫారసు మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సమావేశాలకు ఆమోదం
- కీలక బిల్లులు, ఆర్థికాంశాలపై చర్చలు, ప్రశ్నోత్తరాలు జరగనున్నాయి
- ప్రతిపక్షాలు అనేక అంశాలపై కేంద్రానికి లోతైన ప్రశ్నలు సంధించే అవకాశం

# నక్సల్స్ మూమెంట్ అంతరించే దశకు వచ్చింది



**ఢిల్లీ :** వందేమాతరాన్ని యువత స్ఫూర్తిగా తీసుకొని భారతదేశ అభివృద్ధి కోసం పని చేయాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సూచించారు. ఇండియా ఎదుగుదలను చూసి పక్క దేశాలు అసూయ పడుతున్న తరుణంలో, భారతదేశ యువత మరింత మెరుగ్గా పని చేసి మన సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాను సరి చూసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిది మాత్రమే కాదని.. ఆయా రాజకీయ పార్టీలది కూడా అని సూచించారు. ఓటర్ల జాబితాలో కూడికలు, తీసివేతలు సహజమేనని.. వాటిని రాజకీయ పార్టీలు పరిశీలించుకోవాలని పేర్కొన్నారు వెంకయ్య నాయుడు. శనివారం బీజేపీ సీనియర్ నాయకుడు ఎల్కే అద్వానీ జన్మదినం సందర్భంగా పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు చెబుతున్నారు ఈక్రమంలో ఢిల్లీలోని ఎల్కే అద్వానీ నివాసానికి వెంకయ్య నాయుడు వెళ్లి కలిశారు. ఈ నేపథ్యంలో ఎల్కే అద్వానీకి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాతో వెంకయ్య నాయుడు మాట్లాడారు. భారత రాజకీయాల్లో మహోన్నత వ్యక్తి, ఉక్కు మనిషి శ్రీ లాల్ కృష్ణ అద్వానీ పుట్టినరోజు ఈరోజు అని తెలిపారు. ఎల్కే అద్వానీకి జన్మదిన శుభాకాంక్షలు చెప్పడానికి తాను ఢిల్లీ వచ్చానని పేర్కొన్నారు వెంకయ్య నాయుడు. అద్వానీకి ఉన్న దేశభక్తి, క్రమశిక్షణ, అంకితభావం యువతకు ఆదర్శప్రాయ మని కీర్తించారు. దేవుడు ఆయనకు పరిపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఎల్కే అద్వానీ ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. నక్సల్స్ మూమెంట్ దాదాపు అంతరించి పోయే దశకు వచ్చిందని.. ఇది మంచిదేనని చెప్పుకొచ్చారు. నక్సల్స్‌పై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. నక్సల్స్ మూమెంట్ వీక్ అయిపోయిందని విమర్శించారు. నక్సల్స్‌లో ఎవరికీ వాళ్ల తమ సిద్ధాంతాలు చెబుతారని అన్నారు. కమ్యూనిస్టుల మధ్యే ఎన్నో విబేధాలు ఉన్నాయని ఆరోపించారు వెంకయ్య నాయుడు. మొదట్లో నక్సల్‌కు ప్రజల మద్దతు ఉండేదని తెలిపారు. అయితే, బుల్లెట్ కంటే బ్యాలెట్ పవర్ ఫుల్ అని ఉద్ఘాటించారు. సోషల్ మీడియాని నియంత్రించాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. ఎల్కే అద్వానీ క్రౌడ్ పుల్లర్‌గా ఉండే వారని అభివర్ణించారు. 2014లో నరేంద్రమోదీ శకం మొదలు పెట్టాల్సి వచ్చిందని గుర్తుచేశారు. అప్పటికే గుజరాత్ మోడల్‌పై దేశవ్యాప్తంగా చర్చ జరిగిందని తెలిపారు. గుజరాత్‌లో ఆ సమయంలో నరేంద్ర మోదీ సక్సెస్ ఫుల్ చీఫ్ మినిస్టర్‌గా ఉన్నారని నొక్కిచెప్పారు. ప్రపంచంలో మల్టీనేషనల్ కంపెనీలను భారతీ యులు కొనసాగిస్తున్నారని వివరించారు. అమెరికాలో పరిస్థితి దాదాపుగా మారిందని అన్నారు. ఆయా ఎన్నికల్లో భారతీయ సంతతి వాళ్లు గెలుస్తున్నారని తెలిపారు. ఇండియా ఇతర దేశాలతో పోలిస్తే చాలా తెలివైనదని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

# బీహార్‌లో పోల్ స్లిప్స్ రోడ్డుపై పారవేత..
# ఎన్నికల అధికారి సస్పెండ్

**పాట్నా:** పెద్ద సంఖ్యలో పోల్ స్లిప్స్‌ను రోడ్డుపై పడేశారు. దీంతో ప్రతిపక్ష పార్టీలు పలు అనుమానాలు వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం (ఈసీ) స్పందించింది. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దీంతో ఒక అధికారిని సస్పెండ్ చేశారు. బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. నవంబర్ 6న ఆ రాష్ట్రంలో తొలి విడత అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. సరైరంజన్ అసెంబ్లీ నియోజకవర్గంలోని కేఎస్‌ఆర్ కాలేజీ సమీపంలోని రోడ్డు వద్ద పెద్ద సంఖ్యలో వీవీపీఏటీ స్లిప్పులు పడేశారు. కాగా, ఈ వీడియో క్లిప్‌ను ఆర్జేడీ షేర్ చేసింది. ఈ స్లిప్పులను ఎవరు, ఎప్పుడు, ఎవరి ఆదేశాల మేరకు పడేశారు? అని ప్రశ్నిం చింది. ప్రజాస్వామ్య దోపిడీదారులు ఈ చర్యకు పాల్పడినట్లు ఆరోపించింది. దీనిపై సమాధానం చెప్పాలని ఈసీని నిలదీసింది. అలాగే ఈవీఎంలు ఉంచే స్ట్రాంగ్ రూమ్‌లకు భద్రతను పెంచాలని ఆర్జేడీ ఎంపీ మనోజ్ కె ఝా కోరారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు ఆయన లేఖ రాశారు. మరోవైపు ఈ సంఘటనపై ఈసీ స్పందించింది. పోలింగ్‌కు ముందు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను (ఈవీఎం) పరీక్షించేటప్పుడు మాక్ పోలింగ్ కోసం వినియోగించిన స్లిప్స్ అని తెలిపింది. సమస్తిపూర్ జిల్లా







మేజిస్ట్రేట్ సంఘటనా స్థలాన్ని సందర్శించి విచారణ జరిపినట్లు పేర్కొంది. నిర్లక్ష్యం వహించిన సంబంధిత అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ (ఏఆర్వో)ను సస్పెండ్ చేసినట్లు వివరించింది. ఈ సంఘటనపై కేసు కూడా నమోదైనట్లు ఈసీ వెల్లడించింది.

# నన్నే దోచేశారు..ఇక సామాన్యుల గతేంటి? టీఎంసీ ఎంపీ ఆవేదన

రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలపై పశ్చిమ బెంగాల్ తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసి) ఎంపి కళ్యాణ్ బెనర్జీ శనివారం ఆందోళన వ్యక్తం చేశారు, తనలాంటి ప్రజా ప్రతినిధులు కూడా ఇలాంటి మోసాలకు బలైపోతే సాధారణ పౌరుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. వారిని ఎవరు రక్షిస్తారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేవీసీ అప్‌డేట్‌తో పేరుతో స్కామర్లు రూ. 57 లక్షలు మాయం చేసిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వెస్ట్ బెంగాల్‌లోని సెరంపోర్ ఎంపి తనకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో ఖాతా ఉందని, దానిని తాను చాలా కాలంగా దాన్ని పట్టించుకోవడం లేదని చెప్పారు. అయితే నకిలీ



అప్‌డేట్ పేరుతో తన ఫోటోను సూపర్ ఇంపోజ్ చేసి, పాన్ ,ఆధార్‌ను తప్పుగా ఉపయోగించి మోసానికి పాల్పడ్డారని తెలిపారు. అయితే ఏదో అంతర్గత లోపం వల్ల జరిగిందని చెప్పిన తన ఖాతాలో రూ. 57 లక్షలు జమ చేసిందని చెప్పారు. అయితే తనలాంటి వ్యక్తుల ఖాతాలే బ్యాంకు మోసాల బారిన పడితే, ఇక, సామాన్యులెలా ఎదుర్కొంటారు? ఆర్థిక మంత్రిత్వ శాఖ సైబర్ మోసాల నిరోధక విభాగాన్ని ఎందుకు ఏర్పాటు చేయడం లేదని కళ్యాణ్ బెనర్జీ ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో ఎస్‌బీఐ కోల్‌కతా పోలీసుల సైబర్ క్రైమ్ విభాగానికి ఫిర్యాదు చేసింది. ఈ కేసును పూర్తిగా దర్యాప్తు చేయాలని కోల్‌కతా పోలీసు సీనియర్ అధికారులను ఆదేశించారు. కేసు దర్యాప్తులో ఉంది.

## మహారాష్ట్రలో భారీ కుంభకోణం

మహారాష్ట్రలో రాష్ట్ర మంత్రి ప్రతాప్ సర్‌నాయక్ రూ. 200 కోట్ల విలువైన భూమిని రూ. 3 కోట్లకే దక్కించుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ కుమారుడు పార్థ్ పవార్ భూకుంభకోణం కేసు ఇప్పటికే రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతుండగా, తాజాగా రాష్ట్ర మంత్రిపై వచ్చిన ఆరోపణలు సంచలనంగా మారాయి. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు విజయ్ వడెట్టివార్ విలేకరులతో మాట్లాడుతూ, ప్రతాప్ సర్‌నాయక్ మీరా భయాందర్‌లో దాదాపు రూ. 200 కోట్ల విలువైన నాలుగు ఎకరాల భూమిని రూ. 3 కోట్లకే కొనుగోలు చేశారని ఆరోపించారు. ఆ స్థలలోనే ఆయన ఓ విద్యా సంస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఆరోపణలపై మహారాష్ట్ర రెవెన్యూమంత్రి చంద్రశేఖర్ బవాంకులే స్పందించారు. ఈ విషయం గురించి తాను కూడా విన్నానని, కానీ దీనిపై ఎవరి దగ్గరి నుంచి ఫిర్యాదులు అందలేదని తెలిపారు. ప్రతిపక్షాలు తమకు ఫిర్యాదు చేయడం మానేసి, మీడియా ముందుకు వచ్చి ఆరోపణలు చేసేందుకే సమయం కేటాయిస్తున్నాయని విమర్శించారు. ఈ భూమికి సంబంధించి ఏదైనా ఫిర్యాదు అందితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, రూ. 18,000 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని అజిత్ పవార్ కుమారుడు పార్థ్ పవార్‌కు చెందిన సంస్థకు రూ. 300 కోట్లకే విక్రయించినట్లు కాంగ్రెస్ ఆరోపించింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై దర్యాప్తునకు ఒక బృందాన్ని ఏర్పాటు చేసింది. దోషులుగా తేలిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో మంత్రిపై కూడా ఆరోపణలు రావడం గమనార్హం.

# ట్రంప్ రాడా?.. అయితే మోదీ కచ్చితంగా వెళ్తారు

దక్షిణాఫ్రికాలో జరగబోయే టీ20 సదస్సును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బహిష్కరించారు. తాను మాత్రమే కాదు.. అమెరికా తరఫున ప్రతినిధులెవరూ ఆ సదస్సుకు హాజరు కాబోరని స్పష్టం చేశారాయన. ఈ నేపథ్యంలో భారత ప్రధాని మోదీని కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా చేసుకుని వ్యంగ్యాస్త్రాలు సంధించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాను నవంబర్ 22-23 తేదీల్లో సౌతాఫ్రికాలో జరగబోయే జీ20 సదస్సును బహిష్కరిస్తున్నట్లు ప్రకటిం చారు. కాబట్టి తనను తాను విశ్వగురుగా ప్రకటించుకున్న వ్యక్తి కచ్చితంగా ఆ సదస్సుకు వెళ్లి తీరతారు అంటూ మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ శనివారం ఓ ట్వీట్ చేశారు. ఇక.. 2014లో మోదీ ప్రధానిగా తొలిసారి ఎన్నికైనప్పటి నుంచి ఇప్పటిదాకా జీ20 సదస్సులన్నింటికీ హాజరవుతూ వస్తున్నారు మోదీ. బ్రిస్బేన్, అంటాల్యా, హాంగ్‌జౌ, హాంబర్గ్, బ్యూనస్ ఎయిర్స్, ఓసాకా, రియాద్ (కరోనా కారణంగా వర్చువల్), రోమ్, బాలి, న్యూఢిల్లీల్లో జరిగిన జీ20 సదస్సుల్లో పాల్గొన్నారు. అయితే.. ట్రంప్ నేపథ్యంతో మోదీని ఇలా జైరాం టార్గెట్ చేయడం తొలి సారేం కాదు. భారత్‌పై ట్రంప్ సుంకాల మోత మోగించాక.. ఈ ఇరు దేశాధినేతలు ఎదురుపడింది లేదు. మొన్నీ మధ్యే కౌలాలంపూర్(మలేషియా)లో జరిగిన ఏషియన్ సదస్సు మోదీ గైర్హాజరు కావడాన్ని తీవ్రంగా తప్పుబట్టారా యన. రష్యా చమురు వాణిజ్యంపై ట్రంప్ అభ్యంతరాలు, అమెరికాతో వాణిజ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ.. ట్రంప్‌కు ఎదురు పడడం ఇష్టం లేకనే మోదీ హాజరు కాలేదంటూ కాంగ్రెస్ సీనియర్ నేత ఎద్దేవా చేశారు. అయితే.. అక్టోబర్ 26-28 తేదీల నడుమ కౌలాలంపూర్ వేదికగా ఏషియన్ సదస్సు జరిగింది. దీపావళి పండుగ నేపథ్యంతో ఈ సదస్సుకు మోదీ హాజరు కాలేకపోయారు. వర్చువల్‌గా హాజరై ప్రసంగించారు. ఈ సదస్సుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రత్యక్షంగా హాజరయ్యారు. అయితే.. ఏషియన్ సదస్సుకు అనుబంధంగా జరిగిన ఈస్ట్ ఏషియా సదస్సుకు మాత్రం భారత్ తరఫున విదేశాంగ మంత్రి జైశంకర్ హాజరై ప్రసంగించారు. అంతకు ముందు.. అక్టోబర్ 13వ తేదీన ఈజిప్ట్ నగరం శర్మ ఎల్ షేక్‌లో జరిగిన గాజా శాంతి సదస్సుకు కూడా మోదీ గైర్హాజర య్యారు. చివరి నిమిషంలో ఆహ్వానం అందినందువల్ల రాలేకపోతున్నాంటూ వివరణ ఇచ్చారు. అంతేకాదు.. తన తరఫున ప్రత్యేక ప్రతినిధిగా విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్‌తో సందేశాన్ని పంపించారు. ఈ సదస్సు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా అల్-సిసీ ఆధ్వర్యంలో జరిగిందన్నది తెలిసే ఉంటుంది. ఇదే వేదికగా ట్రంప్‌పై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రశంసలు గుప్పిస్తూ.. భారత్-పాక్ యుద్ధాన్ని ఆపారంటూ ప్రకటించారు కూడా.

ట్రంప్ ఆరోపణలపై సౌతాఫ్రికా స్పందన

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దక్షిణాఫ్రికాపై చాలాకాలంగానే సంచలన ఆరోపణలు చేస్తున్నారు. రెండోసారి అధ్యక్షుడైన కొన్నిరోజులకు.. ఆ దేశ అధ్యక్షుడు సిరిల్ రామఫోసాను వైట్‌హౌజ్‌కు రప్పించుకుని మరీ శ్వేత జాతీయుల్ని ఊచకోత కోస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ఇప్పుడేమో.. ఆ దేశంలో ఉన్న తెల్లజాతీయుల్ని నల్లజాతీయుల్ని హత్యలు చేస్తూ.. వాళ్ల భూములు, పొలాలు లాక్కుంటున్నారని మండిపడ్డారు. ఈ పరిస్థితుల్లో దక్షిణాఫ్రికాలో జీ20 సదస్సు నిర్వహించడం సిగ్గుచేటు అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు.

## మేం ల్యాప్ టాప్స్ ఇస్తే.. వారు గన్స్ ఇస్తున్నారు



**సీతామర్హి:** "మేం ల్యాప్ టాప్స్ ఇస్తే.. వారు గన్స్ ఇస్తున్నారు.. బిహార్‌కు తుపాకుల ప్రభుత్వం అక్కర్లేదు" అంటూ ఆర్జేడీపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బిహార్‌లోని సీతామర్హిలో శనివారం.. ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ.. బీహార్‌కు స్టార్టప్‌లు అవసరం.. 'హ్యాండ్స్ అప్' గ్యాంగ్ కాదంటూ విమర్శలు గుప్పించారు. ఆర్జేడీ, ఇతర ప్రతిపక్ష పార్టీల టార్గెట్‌గా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ప్రధాని మోదీ.. రాష్ట్ర యువతను గూండాలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆరోపించారు. ఎన్డీఏ యువతకు కంప్యూటర్లు, క్రీడా సామగ్రి అందిస్తుండగా.. ఆర్జేడీ మాత్రం తుపాకులు ఇవ్వాలనుకుంటోందంటూ మండిపడ్డారు. ఇవాళ్టి నాయకులు తమ పిల్లలను ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు చేయాలనుకుంటున్నారు. కానీ మీ పిల్లలను మాత్రం గూండాలుగా తయారు చేయాలనుకుంటున్నారు. బీహార్ దీన్ని ఎప్పటికీ అంగీకరించదు. జంగిల్ రాజ్ అంటే 'తుపాకులు, క్రూరత్వం, అవినీతి, శత్రుత్వం'గా మోదీ అభివర్ణించారు. బిహార్‌లో నవంబర్ 11న రెండవ దశ ఎన్నికల నేపథ్యంలో ప్రధాని మోదీ విమర్శల దాడి మరింత పెంచారు. ఆర్జేడీ ప్రచార గీతాలు, నినాదాలు వినగానే ఒళ్లు గగుర్పాటుకు గురవుతుంది. ఆ పార్టీ నాయకుల ప్రచారంలో బీహార్ పిల్లల కోసం వారు ఏం చేయాలనుకుంటున్నారో స్పష్టంగా కనిపిస్తోంది. ఆర్జేడీ వేదికలపై అమాయక పిల్లలను గ్యాంగ్‌స్టర్లుగా మారాలనుకుంటున్నట్లు చెప్పిస్తున్నారు" అంటూ మోదీ ఆరోపించారు.

## డిసెంబర్ 1 పార్లమెంట్ శీతాకాల సమావేశాలు



**న్యూఢిల్లీ :** భారత పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి డిసెంబర్ 19వ తేదీ వరకు జరగనున్నాయి. మొత్తం 19 రోజులు సమావేశాలు కొనసాగుతాయి. ఈ తేదీలను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజూ శనివారం అధికారికంగా ప్రకటించారు. ప్రభుత్వ సిఫారసు మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సమావేశాలకు ఆమోదం తెలిపారని కేంద్రమంత్రి తెలిపారు. దీనికి సంబంధించి రిజిజూ తన ఖాతాలో వెల్లడించారు. మన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాగే నిర్మాణాత్మక, అర్థవంతమైన సమావేశాల కోసం తాను ఎదురుచూస్తున్నానని మంత్రి అన్నారు. ఈ సమావేశంలో కీలక బిల్లులు, ఆర్థికాంశాలపై చర్చలు, ప్రశ్నోత్తరాలు జరగనున్నాయి. ప్రతిపక్షాలు అనేక అంశాలపై కేంద్రానికి లోతైన ప్రశ్నలు సంధించే అవకాశం ఉంది. గత సమావేశాల్లో లాగానే ఈసారీ రాజకీయ వేడి రగిలే అవకాశం ఉంది. ఈ శీతాకాల సమావేశాలు 18వ లోక్‌సభకు మరింత కీలకమని, ప్రజా సమస్యలు, దేశ అభివృద్ధి అంశాలపై చర్చ జరిగి, కొత్త చట్టాలు రూపొందే అవకాశం ఉందని రిజిజూ చెప్పారు. పార్లమెంట్ సమావేశాలు సఫలం కావాలని, ప్రజలకు మేలు చేకూర్చాలని ఆశిస్తున్నామని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి తన సందేశంలో పేర్కొన్నారు.

## 12 చోట్ల ఎన్ఐఏ దాడులు..
## కీలక పత్రాలు స్వాధీనం





**దంతేవాడ:** ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ, సుక్మా జిల్లాల్లోని 12 ప్రదేశాలలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ఏకకాలంలో దాడులు నిర్వహించింది. 2023 అరన్‌పూర్ ఐఈడీ పేలుడుకు సంబంధించిన కేసు దర్యాప్తులో భాగంగా ఈ దాడులు జరిగాయి. నాడు జరిగిన పేలుళ్లలో 11 మంది భద్రతా సిబ్బంది అమరులయ్యారు. ఈ దాడులకు కుట్ర పన్నడం, లెవీ వసూలు చేయడం, ఆర్థిక నెట్‌వర్క్‌ను నిర్వహించడం తదితర ఆరోపణలు ఎదుర్కొంటున్న నిషేధిత సంస్థ సీపీఐ (మావోయిస్ట్)క్రియాశీల సభ్యులు, మద్దతుదారులపై ఎన్ఐఏ దాడులు నిర్వహించింది. ఈ ఆపరేషన్‌లో ఎన్ఐఏ అధికారులు పలు నేరారోపణ పత్రాలు, చేతితో రాసిన లేఖలు, లెవీ రసీదులు, డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎన్ఐఏ ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది. అలాగే మావోయిస్టు పరిచయాలకు సంబంధించిన ఆధారాలు కూడా లభించాయని సమాచారం. కాగా ఇప్పటివరకు ఈ కేసులో 27 మంది అనుమానితులను అరెస్టు చేశారు. రెండు ఛార్జిషీట్లు దాఖలు చేశారు. దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని, స్వాధీనం చేసుకున్న పత్రాల ఆధారంగా మరిన్ని అరెస్టులు చేయనున్నామని ఎన్ఐఏ అధికారులు తెలిపారు. 2023, ఏప్రిల్ 26న, దంతేవాడ జిల్లాలోని అరన్‌పూర్ ప్రాంతంలో నక్సలైట్లు.. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్(డీఆర్‌జీ)సిబ్బంది ప్రయాణిస్తున్న వాహనాన్ని పేల్చివేశారు. ఈ దాడిలో పది మంది సైనికులతో పాటు ఒక డ్రైవర్ అమరులయ్యారు. రోడ్డు పక్కన 50 కిలోలకు పైగా పేలుడు పదార్థాలను అమర్చినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ పేలుడు అత్యంత శక్తివంతంగా ఉండటంతో రోడ్డుపై ఏడు అడుగుల లోతున గుంత ఏర్పడింది. ఈ కేసును ఎన్ఐఏ చేపట్టి, ఉగ్రవాద కుట్ర, నిధుల నెట్‌వర్క్‌పై దర్యాప్తు ప్రారంభించింది.

# కిషన్ రెడ్డిది, రేవంత్ రెడ్డిది ఫెవికాల్ బంధం

-మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డి. బీజేపీతో చీకటి ఒప్పందాలు ఉన్నాయి రేవంత్ రెడ్డికి. ఢిల్లీలో బీజేపీతో రేవంత్ రెడ్డి చీకటి రాజకీయాలు బయటపడ్డాయి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. 2023లో రెండు కోట్ల 73 లక్షల టన్నుల వరి ధాన్యము ఉత్పత్తి జరిగింది. మంత్రమేస్తే ఇంత దిగుబడి రాలేదు. పెద్ద ఎత్తున ప్రాజెక్టులు నిర్మించి, 24 గంటల కరంట్ తెచ్చి, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల్లో పూడిక తీసి పంటను పెంచాము. కాళేశ్వరం కూలిందని అంటారు. హైదరాబాద్‌కు 20 టీఎంసీల గోదా వరి జలాల తరలింపుకు ప్రణాళిక చేసామని ముఖ్యమంత్రి అంటాడు. మల్లన్న సాగర్ కాళేశ్వరంలో అంతర్భాగం కాదా? 7,000 కోట్లతో మల్లన్న సాగర్ నుంచి హైదరాబాదుకు గోదావరి జలాలను ఎలా తెస్తావు? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాళేశ్వరం అంటే మేడిగడ్డ బ్యారేజ్, కన్నెపల్లి పంప్ హౌస్, అన్నారం బ్యారేజీ, సరస్వతి పంప్ హౌస్, సుందిళ్ల బ్యారేజీ, పార్వతి పంప్ హౌస్, నంది మేడారం రిజర్వాయర్, నంది మేడారం పంప్ హౌస్, గాయత్రి పంప్ హౌస్, రాంపూర్ పంప్ హౌస్, రాజేశ్వరంపేట పంప్ హౌస్, మల్కంపేట రిజర్వాయర్, మల్కంపేట పంప్ హౌస్, ముప్పల్ పంప్ హౌస్, అప్పర్ మానేరు పంప్ హౌస్, అనంతగిరి రిజర్వాయర్, అనంతగిరి పంప్ హౌస్, రంగనాయక సాగర్ రిజర్వాయర్, రంగనాయక సాగర్ పంప్ హౌస్, మల్లన్న సాగర్ రిజర్వాయర్, మల్లన్న సాగర్ పంప్ హౌస్, కొండపోచమ్మ రిజర్వాయర్, కొండపోచమ్మ సాగర్ పంప్ హౌస్, వన్ పంప్ హౌస్ టు బస్వాపూర్ రిజర్వాయర్. ఇవన్నీ కూలినయా? ఇవన్నీ కనిపించడం లేదా రేవంత్ రెడ్డి? రిజర్వాయర్ల కింద పంట పండడం లేదా? పంట పండేది నిజం. రైతుల కళ్ళల్లో ఆనందం నిజం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**మందిని తొక్కడం..**

**మాట తప్పడం రేవంత్ రెడ్డి నైజం**

మందిని తొక్కడం.. మాట తప్పడం రేవంత్ రెడ్డి నైజం అని




మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వికృత చేష్టలు, విచిత్ర విన్యాసాలు తప్ప ప్రజలకు పనికొచ్చే ఒక్క పని చేయడు ఈ ముఖ్యమంత్రి అని విమర్శించారు. సీఎం గంటన్నర సేపు ప్రెస్ మీట్ చూసినవారికి రేవంత్ రెడ్డి మానసిక స్థితిపై సందేహం కలుగుతుంది. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ ఎన్ని అడ్డదారులు తొక్కినా ఫలించకపోవడంతో ఆ ఫ్రస్టేషన్లో గంటన్నరసేపు అడ్డమైన చెత్త వాగాడు. ఈ ప్రభుత్వం నడపడం మాకు చేతకావడం లేదని ముఖ్యమంత్రి మాటల్లో తేలిపోయింది. రేవంత్ రెడ్డి తన అసమర్థతను చెప్పకనే చెప్పుకున్నాడు.. రెండు సంవత్సరాల రేవంత్ రెడ్డి పాలనలో చేసిందేమీ లేక గత కాంగ్రెస్ పాలనలో చేసింది చూసి ఓటు వేయాలని అడిగాడు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పాలన చూసి ఓటేయమని అడిగారు. ఆనాడు టీడీపీలో ఉండి వైఎస్సార్ పావురాల గుట్టలో పావురం అయ్యాడు అని ఎలా అన్నావు.. కాంగ్రెస్ ప్రభుత్వ జలయజ్ఞాన్ని ధనయజ్ఞమని నువ్వే అన్నావు కదా రేవంత్ రెడ్డి. రాజశేఖర్ రెడ్డిని పట్టుకొని క్విడ్ ప్రోకో కింద లక్ష కోట్ల అవినీతి చేశాడని చెప్పింది నువ్వే కదా.. కాంగ్రెస్ పాలనలో తన తండ్రి చనిపోతే దహన సంస్కారాల అనంతరం స్నానానికి నీళ్లు లేని పరిస్థితి ఉండేదని చెప్పుకున్న మనిషి రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ పాలనలో 6 గంటల కరెంటు రాలేదు. కిరణ్ కుమార్ రెడ్డి పాలనలో పొద్దున మూడు గంటలు సాయంత్రం మూడు గంటల కరెంటు ఇచ్చారు. 24 గంటల కరెంటు ఇచ్చింది కేసీఆర్ అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి తినే కంచంలో ఉమ్మిచ్చే రకం.. కేసీఆర్ కట్టిన కమాండ్ కంట్రోల్ రూమ్, సచివాలయంలో కూర్చునేది నువ్వే కదా రేవంత్ రెడ్డి. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం నుంచి గోదావరి నీళ్లు మల్లన్న సాగర్ ద్వారా మూసీకి తెస్తానని చెప్పింది నువ్వే కదా. అప్పులపై పూటకో మాట, చిల్లర మాటలు తప్ప రేవంత్ రెడ్డి చెప్పేది ఏం లేదు. కేసీఆర్ పాలనలో మొత్తం చేసిన అప్పులు 2,80,000 కోట్లు అని పార్లమెంట్లో బీజేపీ ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సమాధానం.. 11 ఆగస్టు 2025 న బీజేపీ ఎంపీ రఘునందన్ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇది. తెలంగాణ అప్పులపై అడిగింది బీజేపీ ఎంపీ, చెప్పింది కేంద్ర ప్రభుత్వం. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు స్టేట్ టాక్స్ ఓన్ రెవిన్యూ ఆవరేజ్ గ్రోత్ రేట్ 15 శాతం. సెప్టెంబర్ 2025లో కాగ్ ఇచ్చిన రిపోర్ట్‌లో జీఎస్టీ వృద్ధిరేటులో తెలంగాణ సాధించిన వృద్ధిరేటు 5 శాతం. దేశంలో చివరి స్థానంలో తెలంగాణ ఉంది. సెప్టెంబర్ 2024లో ०1 తెలంగాణ వృద్ధిరేటు ०1 శాతం. సెప్టెంబర్ 2023లో ०33 తో తెలంగాణ వృద్ధిరేటు దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఎందుకు తెలంగాణ రాష్ట్రం వృద్ధిలో తిరోగమనం పడుతుంది. రేవంత్ రెడ్డి వసూళ్ల వల్ల, కమీషన్ల వల్ల జీఎస్టీ తగ్గింది. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఆదాయం తగ్గింది. రోడ్ టాక్స్ తగ్గింది. కేసీఆర్ పాలనలో రాష్ట్ర తలసరి ఆదాయం 3,47,000కు పెరిగింది. భారతదేశంలో అత్యధిక తలసరి ఆదాయం ఉన్న అగ్రగామి రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. 2014లో రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ 62,000 కోట్లు. 2023లో 2,30,000 కోట్ల ఆదాయంతో ఈ రాష్ట్రాన్ని మీకు అప్పజెప్పారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

# సీఎం రేవంత్‌రెడ్డి మాటల్లో కాంగ్రెస్ ఓటమి భయం కనిపిస్తోందని

**హైదరాబాద్:** సీఎం రేవంత్‌రెడ్డి మాటల్లో కాంగ్రెస్ ఓటమి భయం స్పష్టంగా కనిపిస్తోందని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. ఫ్రస్టేషన్‌లో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి.. భాజపాపై నిందలు వేస్తూ అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లక్ష్మణ్ మాట్లాడారు. కాంగ్రెస్ వైఫల్యాల నుంచి తప్పించుకునేందుకు భాజపాపై నిందలు వేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటికొక ఉద్యోగం అంటూ.. మీ మిత్రుడు బిహార్‌లో హామీ ఇచ్చారు. 7 కోట్ల మంది ఉన్న బిహార్‌లో ఇంటికొక ఉద్యోగం సాధ్యమేనా? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రజలకు మీరిచ్చే గిఫ్ట్ ఏంటో చెప్పాలన్నారు. గతంలో కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి చెట్టాపట్టాలు వేసుకొని అధికారాన్ని పంచుకున్నారని ఆరోపించారు. 20 శాతం ఓట్ల కోసం ఇంకా దిగజారి మాట్లాడితే 80 శాతం ఉన్న ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం అని హెచ్చరించారు. పాముకు పాలు పోసి పెంచినట్టు.. పాతబస్తీలో ఎంఐఎంకు అవకాశం ఇస్తే ఈరోజు విష నాగుల మాదిరిగా పరిస్థితి తయారైంది అని ఆందోళన వ్యక్తంచేశారు.



# తెలంగాణ మోడల్ స్కూల్స్‌ను స్కూల్ ఎడ్యుకేషన్‌లో విలీనం చేయాలి

**హనుమకొండ :** తెలంగాణ మోడల్ స్కూల్స్‌ను స్కూల్ ఎడ్యుకేషన్‌లో విలీనం చేయాలని, 010 హెడ్‌ఆఫ్ అకౌంట్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా వేతనాలు చెల్లించాల చబడే విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ మోడల్ స్కూల్స్ టీచర్స్ నూతన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్.కిరణ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ విద్యావ్యవస్థకు మోడల్ స్కూల్స్ ఆదర్శంగా నిలుస్తున్నప్పటికీ ఉపాధ్యాయుల సేవా నిబంధనలు ఇంకా అసమగ్రంగానే ఉన్నాయన్నారు. మోడల్ స్కూల్స్ టీచర్లను సాధారణ పాఠశాల ఉపాధ్యాయయులతో సమానంగా గుర్తించి, మోడల్ స్కూల్స్ సొసైటీని రద్దుచేసి స్కూల్ ఎడ్యుకేషన్ విభాగంలో విలీనం చేయాలన్నారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్‌కు గెజిటెడ్ హోదా కల్పించా లని, అనంతరం పదోన్నతి అవకకాశం కలిపంచాలన్నారు. ఖాళీగా ఉన్న పోస్టుల్లో పీజీటీలకు ప్రిన్సిపాల్స్‌గా, టీజీటీలకు పీజీటీలుగా వెంటనే ప్రమోషన్ కల్పించి, మిగిలిన ఖాళీలకు నూతన నోటిఫికేషన్ విడుదలచేసి నియామకం చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జనరల్ సెక్రటరీ కట్కూరి మహేందర్, వైస్ ప్రెసిడెంట్ గోపగాని విక్రమ్, ట్రెజరర్ ఎడ్ల రమేశ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పి.శ్రీధర్‌రెడ్డి, భాషబోయిన గంగరాజు, అన్వర్‌పాషా, రామగిరి రాజు, బొందిలి కళ్యాణ్‌సింగ్, శశికుమారి, కంఠాత్మకూర్ రమేశ్, రేనుకుంట్ల శ్యాంకుమార్ పాల్గొన్నారు.




# స్వతంత్ర సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోంది

**హైదరాబాద్:** స్వతంత్ర సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ ఆరోపించారు. మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో జనాభిప్రాయం ప్రకారం ఫలితం రాలేదన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి గాంధీభవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. ఓట్ల చోరీపై ఇటీవల రాహుల్ గాంధీ మీడియాకు వివరాలు వెల్లడించారని, కొన్ని ప్రాంతాల్లో ఒకే చిరునామాతో ఎక్కువ ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. హరియాణాలో 8 సీట్లలో 400 ఓట్ల వ్యత్యాసంతో కాంగ్రెస్ ఓడిపోయిందని చెప్పారు. ఓట్ల చోరీపై సంతకాల సేకరణ కొనసాగుతోందని తెలిపారు.

ఎన్నికల సంఘాన్ని భాజపా ప్రభావితం చేస్తోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. ఈసీని గుప్పిట్లో ఉంచుకొని ఓట్ల అవకతవకలకు భాజపా పాల్పడుతోందన్నారు. దీనిని రాహుల్ గాంధీ ఇప్పటికే ఆధారాలతో సహా నిరూపించారన్నారు. హరియాణాలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ప్రజలంతా భావించారని, అందుకు వ్యతిరేకంగా భాజపా గెలిచిందని అన్నారు. " హరియాణాలో 25 లక్షల నకిలీ ఓట్లు ఉన్నాయి. ఒకే మహిళ ఫొటోతో వంద ఓట్లు ఉన్నాయి. పక్క రాష్ట్రాల్లోని వ్యక్తులను సైతం ఓటర్లుగా చేర్చారు. బిహార్‌లో తమకు బలం లేని చోట.. ఓట్లను భాజపా తొలగిస్తోంది. ఈసీని ఆధారాలతో సహా రాహుల్ గాంధీ ప్రశ్నిస్తే.. సమాధానం లేదు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఈసీ.. ఒకే పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తోంది. ఓట్ల అవకతవకలకు వ్యతిరేకంగా సంతకాలు సేకరిస్తున్నాం. ఇప్పటి వరకు దేశంలో 5 కోట్ల సంతకాల సేకరణ జరిగింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనూ పక్క నియోజకవర్గాల ఓటర్లను చేర్చారు" అని విమర్శించారు.




## ప్రజల దృష్టి మరల్చేందుకే నాపై రేవంత్ రెడ్డి ఆరోపణలు

-మొదటిపేజీ తరువాయి

ఆరోపణలు చేస్తున్నారు. గతంలో ఎన్నికల సమయంలోనూ రేవంత్ రెడ్డి ఇలాంటి తప్పుడు ప్రచారాలే చేశారు. నాపై ఎన్ని వ్యక్తిగత విమర్శలు చేసినా భయపడేది లేదు. తెలంగాణ అభివృద్ధి విషయంలో నాకు రేవంత్ సర్టిఫికెట్ అస్సలు అవసరం లేదు. ఈ రాష్ట్రానికి బీజేపీ ఏం చేసిందో ప్రజలకు స్పష్టంగా తెలుసు" అని కిషన్ రెడ్డి అన్నారు. తమది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మాదిరిగా అవినీతి, కుటుంబ పార్టీ కాదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం మాత్రమే బీజేపీకి తెలుసని, తమ పాలనపై ఇప్పటివరకు ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని గుర్తుచేశారు. ఫేక్ వీడియోలతో తమ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. "కాంగ్రెస్ హైకమాండ్‌కు భయపడి రేవంత్ రెడ్డి.. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవడం లేదు. తెలంగాణ అభివృద్ధిపై నేను చేసిన పనుల గురించి వివరణ వినే ధైర్యం కేసీఆర్‌కు, రేవంత్ రెడ్డికి ఉందా?" అని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైన 'ఫెయిల్యూర్ ప్రభుత్వం' అని ఆయన దుయ్యబట్టారు.

## ఎన్నికల సంఘాన్ని బీజేపీ ప్రభావితం చేస్తోంది

-మొదటిపేజీ తరువాయి

తొలగించిందని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఆధారాలతో సహా ఈసీని ప్రశ్నించారని, కానీ ఎలాంటి సమాధానం రాలేదని విమర్శించారు. ఓట్ల అవకతవకలకు వ్యతిరేకంగా సంతకాలు సేకరిస్తున్నామని, ఇప్పటి వరకు దేశంలో 5 కోట్ల సంతకాల సేకరణ జరిగిందని అన్నారు. మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో జనాభిప్రాయం ప్రకారం ఫలితాలు రాలేదని మీనాక్షి నటరాజన్ అన్నారు. స్వతంత్ర దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని అన్నారు. ఓట్ల చోరీపై ఇటీవల రాహుల్ గాంధీ మీడియాకు వివరాలు వెల్లడించారని, కొన్ని ప్రాంతాల్లో ఒకే చిరునామాతో ఎక్కువ ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. హర్యానాలో 8 సీట్లలో 400 ఓట్ల వ్యత్యాసంతో కాంగ్రెస్ ఓడిపోయిందని గుర్తు చేశారు.

## పతాకస్థాయికి చేరిన ప్రచారం


-మొదటిపేజీ తరువాయి

ప్రచార బాధ్యతలను భుజాన వేసుకుని విస్తృతంగా పర్యటిస్తున్నారు.పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్.రాంచందర్‌రావు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రూపంలో తొలి పరీక్షను ఎదుర్కొంటున్నారు. ర్యాలీలు, పాదయాత్రలు, బైక్ ర్యాలీలు, మార్నింగ్ వాక్‌ల రూపంలో ప్రచారం సాగుతోంది. కేంద్ర మంత్రులు బండి సంజయ్, శ్రీనివాసవర్మ, గజేంద్ర షెకావత్, ఎంపీలు రఘునందన్‌రావు, ఈటల రాజేందర్, డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి, ఉప నేత పాయల్ శంకర్‌తోపాటు ఏపీ మంత్రి సత్యకుమార్, ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కూడా ప్రచారంలో పాల్గొంటున్నారు.

**కారు స్టీరింగ్‌ను తిప్పుతున్న కేటీఆర్**

కాంగ్రెస్, బీజేపీ కంటే ముందే ప్రచారాన్ని ప్రారంభించిన బీఆర్ఎస్.. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భార్య సునీత అభ్యర్థిత్వాన్ని ఇతర పా ర్టీల కంటే ముందే ఖరారు చేసింది. నియోజకవర్గం పరిధిలోని డివిజన్లకు ముగ్గురు ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలను ఇన్‌చార్జీలుగా ప్రకటించి మూడు నెలల ముందే ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టింది. పార్టీ అధినేత కేసీఆర్ ఎర్రవల్లి నివాసం నుంచే పార్టీ యంత్రాంగానికి దిశానిర్దేశం చేస్తున్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, మహమూద్ అలీతో వార్‌రూమ్‌ను ఏర్పాటు చేశారు. మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్, కొప్పుల ఈశ్వర్‌తో పాటు 40 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కొందరు ముఖ్య నేతలను ప్రధాన ప్రచారకర్తలుగా ప్రకటించారు. నియోజకవర్గాన్ని 61 క్లస్టర్లుగా, 200కు పైగా బ్లాకులుగా విభజించి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో పాటు ఆ స్థాయి నేతలు 60 మందికి ప్రచార సమన్వయ బాధ్యతలు అప్పగించారు. అన్ని రకాల ప్రచార పద్ధతులను బీఆర్ఎస్ ఆచరణలో పెడుతూ ప్రతి ఓటర్‌ను చేరుకునే ప్రయత్నం చేస్తోంది. రేవంత్ ప్రభుత్వ పాలన, ఎన్నికల హామీల అమల్లో వైఫల్యాలు, బీఆర్ఎస్ హయాంలో జరిగిన నియోజకవర్గ అభివృద్ధి, హైడ్రా కూల్చివేతలను ప్రచార అస్త్రాలుగా సంధిస్తోంది. కేటీఆర్ బీఆర్ఎస్ ప్రచారానికి సారథ్యం వహిస్తూ రోడ్ షోల ద్వారా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. చివరి రోజున కేటీఆర్, హరీశ్‌రావు జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని చుట్టి వచ్చేలా వేర్వేరుగా బైక్ ర్యాలీలకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. 11వ తేదీన జూబ్లీహిల్స్ ఓటర్లు తీర్పు ఇవ్వనున్నారు. 14న ఫలితాలు ప్రకటించనున్నారు.

## సీఎం రేవంత్ జన్మదిన వేడుకలు.. ఆకట్టుకున్న సైకత శిల్పం



**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహిం చారు. కాంగ్రెస్ నాయకురాలు విజయారెడ్డి ఆధ్వర్యంలో పీవీ మార్గ్‌లోని ఎన్టీయార్ గార్డెన్ వద్ద జరిపిన సంబరాల్లో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత సుభిక్షంగా పాలన అందించేందుకు, రాబోయే కాలంలో కూడా ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్నిఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు రేవంత్ రెడ్డికి మరింత శక్తిని ఇవ్వాలని ప్రార్థించారు. అంతర్జాతీయ సైకత కళాకారుడు ఆకునూరు వరప్రసాద్.. హుస్సేన్ సాగర్ తీరాన రేవంత్ రెడ్డి సైకత శిల్పాన్ని రూపొందించారు. ఈ సందర్భంగా వరప్రసాద్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు అభినందించారు. ఏలూరు జిల్లా కైకలూరు మండలం పల్లెవాడ గ్రామానికి చెందిన ఆకునూరు బాలాజీ వరప్రసాద్.. సైకత కళలో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు దక్కించుకున్నాడు. పలు ఇంటర్నేషనల్ పోటీల్లో పాల్గొని ఎన్నో బహుమతులు సాధించాడు. 2022లో ఒడిశాలోని కోణార్క్ చంద్రభాగా సముద్ర తీరంలో జరిగిన అంతర్జాతీయ శిల్ప కళోత్సవంలో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచాడు. 2018లో జరిగిన అంతర్జాతీయ సైకత కళా పోటీల్లో 28 దేశాల నుంచి 104 మంది పోటీ పడగా మొదటి బహుమతి సాధించి సత్తా చాటాడు. తాజాగా హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న కోటిదీపోత్సవంలోనూ తన కళ ప్రదర్శించాడు. ఇప్పుడు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా హుస్సేన్ సాగర్ తీరంలో తన శాండ్ ఆర్ట్‌తో ఆకట్టుకున్నాడు.

**ఓయూ జేఏసీ ఆధ్వర్యంలో..**

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో %ూఖ జీూజ% ఆధ్వర్యంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన సీఎం రేవంత్‌కు ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి అన్నారు.

# సంపాదకీయం

## వినియోగదారుల హక్కుల ఆవశ్యకత

1987లో ఇండియన్ లీగల్ అథారిటీస్ యాక్ట్ అమలులోకి వచ్చిన రోజు జ్ఞాపకార్థం, ప్రతి సంవత్సరం నవంబర్ 9వ తేదీన భారతదేశం అంతటా జాతీయ న్యాయ సేవల దినోత్సవం జరుపుకుంటారు. 1995లో భారతదేశంలో తొలిసారిగా జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని జరుపుకున్నారు. భారత సర్వోన్నత న్యాయస్థానం ఈ వేడుక దినోత్సవాన్ని ప్రారంభించింది. సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించడానికి నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏర్పాటు చేయబడింది. చట్టపరమైన అవగాహనను వ్యాప్తి చేయడం, నేర బాధితులకు పరిహారం అందించడం, లోక్ అదాలత్‌లను నిర్వహించడం దీని ఇతర లక్ష్యాలు. ఇది ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం విధానాల ద్వారా వివాదాల పరిష్కారాన్ని ప్రోత్సహించడంపై కూడా దృష్టి సారిస్తుంది. సమాజంలో ప్రతి వ్యక్తి వినియోగదారుడే. ప్రతిరోజు ఎన్నో వస్తువులు కొంటాం, సేవలు పొందుతుంటాం. మనం పొందేవన్ని మేలుచేసేవిగా వుండాలి. మేలుచేసేవి పొందడం ప్రతి ఒక్కరి హక్కు. అందుకుగాను ప్రభుత్వం వినియోగదారులకు రక్షణను కల్పిస్తుంది. వినియోగదారుల వివాదాల పరిష్కార కేంద్రాలు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి వినియోగదారుల రక్షణ మండళ్ళు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి సలహా సంఘాలు. వినియోగదారుల సంరక్షణ కేంద్రాలు తదితర వేదికలు వినియోగ దారునికి విన్నవించు కోవడానికి అందుబాటులో ఉన్నాయి. వినియోగ దారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాద కారక వస్తువులు, సేవల నుంచి రక్షణ పొందే హక్కు... అవసరాలు తీర్చడమే కాకుండా, దీర్ఘకాలం మన్నే వస్తువులు, సేవలను పొందాలి. సమాచారం పొందే హక్కు...అవాంఛిత వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగ దారులకు రక్షణ కల్పించేందుకు వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, పుష్టి, ప్రమాణం గురించి తెలియ జేయాలి. నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉంది. వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు...వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్య రేటు తెలుసు కోవడం మంచిది. సముచిత రేటులో నాణ్యత, సేవలు పొందడం. ప్రాతినిధ్యం వహించే హక్కు...వినియోగ దారుల ఆసక్తిని, వారి అవసరాలను సరైన వేదికలు, ఫోరంలలో వినిపించడం. వినియోగ దారుల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించడం. వినియోగ దారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవాలోపాలు, వస్తు లోపాల నుండి పరిహారం పొందే హక్కు... వినియోగ దారులు మోసానికి గురయినప్పుడు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొందడం. వినియోగ దారుల విద్య హక్కు... వినియోగ దారులు నిరంతరం తమ హక్కులను తెలుసుకుంటూ, తమ జ్ఞానాన్ని పెంచు కోవడం, నైపుణ్యాలను పెంపొందించు కోవడం ఎంతో అవసరం. గ్రామీణ ప్రాంతాలలో వినియోగ దారులు హక్కుల పట్ల అవగాహన లేక ఎంతో మోసపోతున్నారు. నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో, ఈ-కామర్స్, టెలిషాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రజలను మోసగించే సైబర్ నేరాలు దీని వల్ల చోటుచేసు కుంటున్నాయి. వినియోగ దారులను తప్పుడు ప్రకటనలు, సందేశాలతో మోసగించడం పెరిగి పోతున్నది. దీంతో వినియోగ దారుల హక్కుల రక్షణ కోసం కొత్త చట్టాల ఆవశ్యకత ఏర్పడింది. 1986నాటి చట్టం స్థానంలో 2019లో మరో చట్టాన్ని రూపొందించారు. అది ఈ 2020 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. వాణిజ్య వ్యాపారాల్లో, ప్రభుత్వ యంత్రాంగంలో, సేవా సంస్థల్లో పనిచేసే వారు నిర్లక్ష్యంగా, మోస పూరితంగా వ్యవహరించి నప్పుడు కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రపంచం లోని చట్టాలన్నింటి కన్నా మెరుగ్గా భారత దేశంలో తొలిసారి 1986లో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించారు. తక్కువ సమయంలో, అతి తక్కువ రుసుముతో, దళారుల ప్రమేయం లేకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల ఫోరాల్ని, కమిషన్లను ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం దీని ద్వారా లభించింది. ఇప్పుడు సైబర్ నేరాల కారణంగా దాని స్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చారు. ఈ నూతన చట్టాన్ని 2020 జూలై 20 నుంచి దేశవ్యాప్తంగా అమలు పరుస్తున్నారు. వినియోగ దారులకు తక్కువ ఖర్చులో, ఇబ్బందులకు తావు లేని రీతిలో, శీఘ్రంగా ఫిర్యాదులను పరిష్కరించే వెసులుబాటు కల్పించాలనే సంకల్పంతో దేశ వ్యాప్తంగా వేరు వేరు స్థాయిలలో వినియోగదారు వేదికలను నెలకొల్పడం జరిగింది. వినియోగదారు రక్షణ చట్టంలోని 9వ సెక్షన్ మూడు అంచెల వివాద పరిష్కార సంస్థల ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. (ఎ) కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే జాతీయ వినియోగదారు వివాదాల పరిష్కార సంఘం. ఈ కోర్టునే జాతీయ సంఘంగా వ్యవహరిస్తారు. (బి). కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే రాష్ట్ర వినియోగదారు పరిష్కార సంఘం. ఈ కోర్టునే రాష్ట్ర సంఘంగా కూడా వ్యవహరిస్తారు. (సి). రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఆ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేసే వినియోగదారు వివాదాల పరిష్కార వేదిక. ఈ కోర్టునే డిస్ట్రిక్ట్ ఫోరమ్ గా కూడా వ్యవహరిస్తారు. ఈ ఏజెన్సీలన్నీ వాటి స్వభావం, అధికారాల పరంగా క్వాసీ- జ్యుడీషియల్ యంత్రాంగంగా పని చేస్తాయి. జాతీయ స్థాయిలో సెంట్రల్ కన్స్యూమర్ అథారిటీ అనే ప్రత్యేక వ్యవస్థను రూపొందించి తగిన విచారణాధికారాలు, విచక్షణాధికారాలు కల్పించారు. ఇందులో డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారితో కూడిన కమిటీ ఉంటుంది. నేరాలకు పాల్పడినట్లు నిరూపితమైన వ్యక్తులపై, సంస్థలపై అవసరమైన చర్యలు తీసుకుంటారు. నూతన చట్టం ప్రకారం.. అరెస్టులు చేయించే అధికారం, మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షను, పది లక్షల రూపాయల వరకూ జరిమానాను విధించే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంటుంది. జిల్లా కమిషన్లు ఇచ్చిన తీర్పులపై ఉన్నత రాష్ట్రస్థాయి కమిషన్‌ను ఆశ్రయించేందుకు వ్యతిరేక పార్టీ కనీసం యాభైశాతం లేదా రూ.25 వేలు రాష్ట్ర కమిషన్‌లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. గతంలో ఉన్న 30 రోజులకు బదులుగా 45 రోజులుగా కాలవ్యవధిని నిర్ణయించారు. రాష్ట్ర కమిషన్‌లో ప్రెసిడెంట్‌తో పాటు విధిగా నలుగురు సభ్యులుండాలి. రెండు బెంచీలు నిర్వహించి వినియోగ దారులకు సత్వర న్యాయం అందించేందుకు కృషిచేయాలి. ఈ మేరకు రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో అధ్యక్షులు, సభ్యుల నియామకం కాలాన్ని ఐదేండ్లకు బదులు నాలుగేండ్లకు కుదించారు. గరిష్ఠ వయస్సు 65 ఏండ్లుగా నిర్ణయించారు. రాష్ట్ర లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. నూతన వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో, కళాశాల, విశ్వ విద్యాలయాల్లో పాఠ్య పుస్తకాల్లో, పాఠ్యాంశాల్లో వినియోగ దారుల విద్య, చట్టం ప్రాధాన్యం, అమలుపై గురించి తెలియ జేయాలి.

# కెఆర్ నారాయణన్ చిరస్మరణీయులు



పాత్రికేయునిగా, అధ్యాపకునిగా, ఉద్యోగిగా, విదేశాల్లో భారత విదేశాంగ శాఖ ప్రతినిధిగా, భారత రాయబారిగా, అత్యుత్తమ దౌత్య వేత్తగా, విదేశాంగశాఖ సెక్రటరీగా, వైస్ ఛాన్సలర్ గా, మూడుసార్లు ఎంపీగా, కేంద్ర మంత్రిగా, ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా, కే. అర్. నారాయణ్ అందించిన బహుముఖ సేవలు చిరస్మరణీయాలు.కొచెరిల్ రామన్ నారాయణన్ (కె.ఆర్.నారాయణన్) (1921 ఫిబ్రవరి 4 - 2005 నవంబరు 9) పెరుమథనం, ఉఝవూర్ గ్రామంలో పేద దళిత కుటుంబంలో కొచెరిల్ రామన్ వైద్యర్, పున్నత్తురవీట్టిల్ పాపియమ్మ దంపతులకు జన్మించారు. ఆయన భారతదేశ 10వ రాష్ట్రపతి. నారాయణన్ సెయింట్ జాన్స్ హైస్కూలు కూతట్టుకుళంలో అనంతరం సెయింట్ మేరీ హైస్కూలు, కురవిలంగడ్ లో చదివి మెట్రిక్యులేషన్ (1936?37) పూర్తిచేసారు. ఇంటర్మీడియట్ విద్యను కొట్టయంలోని సి.ఎం.ఎస్ కళాశాలలో (1938?40) పూర్తిచేసారు. నారాయణన్ బి.ఎ (ఆనర్స్), ఆంగ్ల సాహిత్యంలో ఎం.ఎ డిగ్రీలను ట్రావెన్స్‌కోర్ విశ్వ విద్యాలయం (ప్రస్తుతం కేరళ విశ్వ విద్యాలయం) నుండి పూర్తిచేసారు. విశ్వ విద్యాలయంలో ప్రథమ శ్రేణిలో (ట్రావెన్స్‌కోర్ లో డిగ్రీలో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణుడైన మొదటి దళిత విద్యార్థి) ఉత్తీర్ణుడయ్యారు. ఆయన కుటుంబం తీవ్రమైన యిబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఢిల్లీ వెళ్ళి ది హిందూ, ది టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రికలలో పాత్రికేయుడిగా (1944?45) పని చేసారు. ఎం.మున్షీ ప్రచురిస్తున్న సోషల్ వెల్ఫేర్ వారపత్రికకు లండన్ విలేకరిగా వ్యవహరించారు. పాత్రికేయుడిగా కొంతకాలం పనిచేసిన తర్వాత, ఉపకార వేతనం సహాయంతో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో రాజకీయ శాస్త్రాన్ని అధ్యయనం చేసారు. నెహ్రూ ప్రభుత్వంలో భారత విదేశాంగ శాఖలో ఉద్యోగిగా నారాయణన్ తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. నారాయణన్ ప్రతిభను గుర్తించిన జవహర్ లాల్ నెహ్రూ ఆయనను రంగూన్ లోని భారత విదేశాంగ శాఖలో భారతదేశ ప్రతినిధిగా నియమించారు. ఆయన జపాన్, యునైటెడ్ కింగ్‌డమ్, థాయ్‌లాండ్, టర్కీ, చైనా, అమెరికా సంయుక్త రాష్ట్రాలు దేశాలలో భారత రాయబారిగా పనిచేసారు. అమెరికాలో భారత రాయబారిగా 1980 నుండి 1984 వరకూ నాలుగేళ్ళు పనిచేసారు. ఆయనను దేశంలో అత్యుత్తమ దౌత్యవేత్తగా నెహ్రూ పేర్కొన్నారు. 1949లో భారత విదేశాంగ సర్వీసులో (ఐ.ఎఫ్.ఎస్) నెహ్రూ అభ్యర్థన మేరకు చేరారు. దౌత్యవేత్తగా రంగూన్, టోక్యో, కెనడా , హనోయ్ లలో పనిచేసారు. థాయ్‌లాండ్ (1967?69), టర్కీ (1973?75), చైనా(1976?78) ల భారత అంబాసిడర్ గా ఉన్నారు. 1954 లో ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ లో బోధించారు. అతను జవహర్‌లాల్ నెహ్రూ ఫెలోషిప్(1970?72) పొందారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో సెక్రటరీగా(1976) ఉన్నాడు. 1978 లో పదవీ విరమణ చేసిన తరువాత అతను న్యూఢిల్లీ లోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వ విద్యాలయానికి వైస్-ఛాన్సలర్ గా 1979 జనవరి 3 నుండి 1980 అక్టోబరు 14 వరకు పనిచేసారు. ఈ అనుభవం తన ప్రజా జీవితానికి పునాదిగా ఆయన అభివర్ణించారు. తరువాత పదవీ విరమణ నుండి తిరిగి వచ్చి ఇందిరా గాంధీ ప్రభుత్వ కాలంలో 1980 నుండి 84 వరకు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో భారత అంబాసిడర్ గా తన సేవలనందించారు. ఇందిరా గాంధీ అభ్యర్థన మేరకు రాజకీయాలలోనికి ప్రవేశించారు. 1984, 1989, 1991 లలో వరుసగా మూడు సార్లు పాలక్కాడ్ (కేరళ) లోని ఒట్ట పాళం నియోజకగర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొంది లోక్‌సభకు ఎన్నికయ్యారు. రాజీవ్ గాంధీ కేబినెట్ లో రాష్ట్ర వ్యవహారాల మంత్రిగా ఉన్నారు. 1985 లో ప్లానింగ్ , 1985-86 మధ్య విదేశీ వ్యవహారాలు, 1986-89 మధ్య సైన్సు అండ్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ పదవులను స్వీకరించారు. 1992 ఆగస్టు 21 న నారాయణన్ భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డారు. అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నారాయణన్ పేరును మొదటి సారిగా జనతాదళ్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, పూర్వపు భారతదేశ ప్రధానమంత్రి వి.పి.సింగ్ ప్రతిపాదించారు. జనతాదళ్ , పార్లమెంటులోని వామపక్ష పార్టీలు ఉమ్మడిగా అతనిని అభ్యర్థిగా ప్రకటించాయి. ఇది తరువాత పి.వి. నరసింహారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి మద్దతు పొందింది. ఇది ఆయన ఏకగ్రీవ ఎన్నికకు మార్గం సుగమమైంది. కె.ఆర్. నారాయణన్ 1997 జూలై 17 న భారత రాష్ట్రపతిగా ఎన్నుకయ్యారు. రాష్ట్రపతి ఎన్నికలలో అతనికి 95% ఎలక్టోరల్ కాలేజి ఓట్లు వచ్చాయి. కేంద్రంలో మైనారిటీ ప్రభుత్వం ఉన్న సమయంలో జరిగిన ఏకైక అధ్యక్షుని ఎన్నిక ఇది. ఆయనకు టి. ఎన్. శేషన్ ఏకైక ప్రత్యర్థి అభ్యర్థి. శివసేన తప్ప మిగతా ప్రధాన రాజకీయ పక్షాలన్నీ నారాయణన్‌కు ఈ అధ్యక్ష ఎన్నికలలో మద్దతు నిచ్చాయి. 1998 సార్వత్రిక ఎన్నికలలో నారాయణన్ రాష్ట్రపతి భవన్ సముదాయం లోని ఒక పాఠశాలలో నిర్వహింప బడుతున్న పోలింగు బూత్‌లో సామాన్య ఓటర్లతో కలసి వరుసలో నిలబడి ఓటు వేసి పదవిలో ఉండి ఓటు వేసిన మొదటి రాష్ట్రపతిగా గుర్తింప బడ్డారు. అధ్యక్షునిగా నారాయణన్ తన వివేచనా శక్తులను ఉపయోగించి అతను తీసుకున్న వివిధ నిర్ణయాలు, ఆలోచనను దేశానికి వివరించే ముఖ్యమైన ఆచరణను ప్రవేశపెట్టారు. ఇది అధ్యక్షుడి పనితీరులో పారదర్శకతకు దారితీసింది.నారాయణన్ అధ్యక్షునిగా ఉన్న సమయంలో వివిధ రాజకీయ పార్టీలలో ఎవరికీ సభలో విశ్వాసం పొందవలసిన స్థితి లేదని వారితో సంప్రదింపుల ద్వారా నిర్ణయించు కున్న తరువాత లోక్ సభను రెండు సార్లు రద్దు చేయ బడింది. అధ్యక్షుడుగా నారాయణన్ ఒక రాష్ట్రంలో రాజ్యాంగంలోని 356 అధికరణ క్రింద రాష్ట్రపతి పాలనను విధించేందుకు కేంద్ర మంత్రివర్గం చేసిన సిఫారసును పునఃపరిశీలించమని రెండు సార్లు కోరారు. గుజ్రాల్ ప్రభుత్వం (1997 అక్టోబరు 22) ఉత్తర ప్రదేశ్ లోని కళ్యాణ్‌సింగ్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలన్నప్పుడు, వాయ్‌పేయి ప్రభుత్వం (1998 సెప్టెంబరు 25) న బీహార్ లోని రబ్రీదేవి ప్రభుత్వాన్ని రద్దు చేయాలన్నప్పుడు ఈ విధంగా పునః పరిశీలను కోరారు. భారత రాష్ట్రపతిగా పదవీవిరమణ చేసిన తరువాత కె.ఆర్. నారాయణన్ తన భార్య ఉషతో పాటు తన మిగిలిన జీవితాన్ని సెంట్రల్ ఢిల్లీ బంగ్లా (34 పృథ్వీ రోడ్) లో గడిపారు. ముంబై (21 జనవరి 2004) లో వరల్డ్ సోషల్ ఫోరమ్ (చూఈ) "ప్రత్యామ్నాయ ప్రపంచీకరణ ఉద్యమానికి" తన మద్దతును అందించారు. ఆయన సిద్ధ, ఆయుర్వేదం కోసం నవజ్యోతిశ్రీ కరుణాకర గురు పరిశోధనా కేంద్రాన్ని స్థాపించడానికి ఉఝావూరు నుండి పోథెన్‌కోడ్ లోని సంతిగిరి ఆశ్రమానికి వెళ్ళారు. కె.ఆర్.నారాయణన్ 2005 నవంబరు 9 న తన 85వ యేట న్యూఢిల్లీ లో మరణించారు. అతనికి హిందూ ధర్మ శాస్త్రం ప్రకారం దహన కార్యక్రమాలను సైనిక లాంఛనాలతో చేసారు. ఇది రాజ్‌ఘాట్ కు సమీపంలోని "కర్మ భూమి" లో జరిగింది.

# కృత్రిమ జన్యువు సృష్టికర్త ఖొరానా



పంజాబ్ (ఇప్పుడు పాకిస్తాన్) లో ఓ గ్రామంలోని ఏకైక అక్షరాస్యత కుటుంబంలో జన్మించి, చదవడం, వ్రాయడం తన తండ్రి ద్వారా నేర్చుకుని, నోబెల్ బహుమతి గ్రహీతగా... కృత్రిమ జన్యువును నిర్మించిన మొదటి వ్యక్తిగా ఎదిగాడు హరగోవింద్ ఖొరానా. హరగోవింద్ ఖొరానా (9 జనవరి 1922- 9 నవంబర్ 2011) భారతీయ సంతతికి చెందిన, నోబెల్ బహుమతి పొందిన ప్రఖ్యాత జీవ శాస్త్రజ్ఞుడు. 1922 జనవరి 9న అవిభక్త భారత దేశములోని పంజాబ్ రాష్ట్రమునకు చెందిన రాయపూరు అనే గ్రామములో జన్మించాడు (ప్రస్తుతం పాకిస్తాన్లో ఉన్నది). తండ్రి పన్నులు వసూలు చేసే గ్రామ పట్వారి. అయిదుగురి సంతానములో చివరి వాడు. తొలుత తండ్రి శిక్షణలోను, తదుపరి ముల్తాన్ లో చిన్నతనం నుండే సైన్స్ పట్ల ఆకర్షితుడైన హర్ గోవింద్ చెట్టు కింద గుమిగూడిన ముల్తాన్ లోని దయానంద్ ఆర్య విద్యా ఉన్నత పాఠశాల నుండి తన పాఠశాల విద్యను పూర్తి చేశాడు. పంజాబ్ విశ్వ విద్యాలయము, లాహోర్ (ప్రస్తుతం పాకిస్తాన్) 1943 లో బీ.ఎస్సీ 1945లో ఎం.ఎస్సీ పట్టాలు పొందాడు. లివర్ పూల్ విశ్వ విద్యాలయములో 1945 నుండి 1948 వరకు శాస్త్ర పరిశోధనలు చేసి పీ.హెచ్.డీ పట్టా పొందాడు. సేంద్రీయ కెమిస్ట్రీలో డాక్టరేట్ పొందిన తరువాత, ప్రొఫెసర్ వ్లాదిమిర్ ప్రిలాగ్‌తో కలిసి తదుపరి రెండు సంవత్సరములు పని చేయడానికి జూరిచ్ వెళ్లాడు. వ్లాదిమిర్ ఒక గురువుగా వ్యవహ రించాడు, అలా సైన్స్ పట్ల తనకున్న ప్రేమను హరగోవింద్ ఖొరానా మరింత పెంచుకున్నాడు. 1951-52లో విశ్వవిఖ్యాత కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయములో మాంస కృత్తులు, న్యూక్లిక్ ఆమ్లములకు సంధించిన పరిశోధన మొదలు పెట్టాడు. 1952లో కెనడా లోని బ్రిటిష్ కొలంబియా (వ్యంకూవర్) విశ్వ విద్యాలములో చేరాడు. అక్కడ అతను తన ఆఔం పరిశోధనను ప్రారంభించాడు. అటు పిమ్మట 1960 లో అమెరికా లోని విస్కాన్సిన్ విశ్వ విద్యాల యములో (మెడిసన్) ఆచార్యు నిగా చేరాడు. 1966 లో అమెరికన్ పౌర సత్వం పొందాడు. 1970లో ప్రతిష్ఠాత్మకమైన మశాచుసెట్స్ సాంకేతిక సంస్థలో రసాయన శాస్త్ర ఆచార్యునిగా చేరాడు. 2007లో పదవీ విరమణ చేశాడు. అప్పటి నుండి గౌరవ ఆచార్యునిగా పరిశోధనలు సాగించాడు. జీవ శాస్త్రవేత్తలు ఎప్పటినుండో ఎదుర్కొంటున్న ప్రశ్న.. ప్రయోగశాలలో జీవాన్ని కృత్రిమంగా సృష్టించడం సాధ్యమేనా? ఈ దిశలో వంశ పారంపర్యముగా సంక్రమించు జీవ నిర్మాణానికి దోహదం చేసే "కృత్రిమ జీన్"ను సృష్టించ గలిగాడు. ఈ ఆవిష్కరణ జెనెటిక్ ఇంజనీరింగ్ (ఉవనివబితిఇ ఇనిణతినివవతీతినిణ) అనే నూతన శాస్త్ర అధ్యయనానికి దారి తీసింది. ప్రతి అమినో ఆమ్లపు నిర్మాణ క్రమము మూడు న్యూక్లియోటైడ్ల అమరికతో జన్యువులలో పొందు పరచడి ఉన్నదని ఖొరానా కనుక్కొన్నాడు. వరుసగా ఉన్న కృత్రిమ జీన్ (డీఎన్‌ఏ ) ముక్కను ప్రయోగ శాలలో మొదటిసారిగా సృష్టించాడు. డీ ఎన్ ఏ ముక్కలను అతికించు డీఎన్‌ఏ లిగసే అనబడు ఎంజైమును కనుగొన్నాడు. ఈ పరిశోధనల మూలముగా ఆధునిక జీవశాస్త్రములో ఒక విప్లవము వచ్చింది. 1968 లో వైద్య శాస్త్రములో నోబెల్ బహుమతి లభించింది. రాబర్ట్ హోలీ, మార్షల్ నైరెన్‌బర్గ్‌లతో కలిసి అందు కున్నాడు. 1952లో స్విస్ జాతీయురాలైన ఎలిజబెత్ సిబ్లర్ ను వివాహ మాడాడు. వీరికి ముగ్గురు పిల్లలు: జూలియా ఎలిజబెత్, ఎమిలీ యాన్నె మరియూ డేవ్ రాయ్. మెడిసిన్ లో నోబెల్ బహుమతి (1968), గైరిందర్ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ అవార్డు,లూయిసా స్థూల హోర్విట్జ్ బహుమతి, ప్రాథమిక మెడికల్ రీసెర్చ్ ఆల్బర్ట్ లస్కెర్ అవార్డు, విల్లార్డ్ గిబ్స్ అవార్డు పద్మ విభూషణ్ అవార్డులను అందుకున్నాడు. ఖొరానా నవంబర్ 9, 2011 న కంకార్డ్, మసాచుసెట్స్ లో 89వ ఏట సహజ మరణము చెందాడు. ప్రతి అమినో ఆమ్లపు నిర్మాణ క్రమము మూడు న్యూక్లియోటైడ్ల అమరికతో జన్యువులలో పొందుపరచడి ఉన్నదని ఖొరానా కనుగొన్నాడు. వరుసగా ఉన్న కృత్రిమ జీన్ (డిఎన్‌ఏ) ముక్కను ప్రయోగ శాలలో మొదటి సారిగా సృష్టించారు. అలాగే డీఎన్‌ఏ ముక్కలను అతికించు 'డిఎన్‌ఏ లిగసె' అనబడుఎంజైమును కనుగొన్నారు. ఈ పరిశోధనల మూలముగా ఆధునిక జీవశాస్త్రములో ఒక విప్లవము వచ్చింది. 1968లో ఫిజియాలజీ/మెడిసిన్‌లో కణాల జన్యు సంకేతాన్ని కలిగి ఉన్న న్యూక్లియిక్ ఆమ్లాలలో న్యూక్లియోటైడ్ల క్రమం, కణాల ప్రోటీన్ల సంశ్లేషణను ఎలా నియంత్రిస్తుందో చూపించే పరిశోధన కోసం 1968 ఫిజియాలజీ లేదా మెడిసిన్ కొరకు నోబెల్ బహుమతిని మార్షల్ డబ్ల్యూ. నైరెన్‌బర్గ్ మరియు రాబర్ట్ డబ్ల్యూ హోలీలతో కలిసి ఖొరానా నోబెల్ పురస్కారం పంచుకున్నారు. నోబెల్ బహుమతి పొందిన తరువాత ఒక సందర్భంలో, డాక్టర్ ఖొరానా ఇలా వ్రాశాడు: 'పేదవాడు అయినప్పటికీ, నా తండ్రి తన పిల్లలకు విద్యను అందించడానికి జీవితాన్ని అంకితమిచ్చాడు. సుమారు 100 మంది నివసించే గ్రామంలో ఏకైక అక్షరాస్యత కుటుంబం మేము.' అర్ధ శతాబ్దానికి పైగా, డాక్టర్ ఖొరానా - వేలాది మంది విద్యార్థులకు శాస్త్రీయ విద్యను అందించడం ద్వారా, మానవ జ్ఞాన రంగాలను అభివృద్ధి చేయడం ద్వారా తన తండ్రి వారసత్వాన్ని కొనసాగించాడు.

# వర్షాలకు దెబ్బ తిన్న రోడ్డుకు సొంత డబ్బులతో మరమ్మతు





## బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిద్ధ గోనీ రమేష్ గౌడ్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అజిలాపూర్- బైరాపూర్ ప్రధాన రహదారి చాలా చోట్ల కోతకు గురై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది, అజిలాపూర్ మరియు పరిసర గ్రామాల ప్రజలు బైరాపూర్ మరియు వెల్దండ మండల కేంద్రానికి వెళ్ళడానికి ఈ రోడ్డు ద్వారానే వెళుతుంటారు, ఈ రోడ్డుపై ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాలు జారిపడి ఇప్పటివరకు పది మంది దాకా గాయపడ్డారు,అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ గౌడ్ అన్నారు. అజిలాపూర్ గ్రామస్తులు ఈ రోడ్డు బాగు చేయమని సంబంధిత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి విన్నవించడం జరిగింది అని స్పందించి రోడ్డు మరమ్మతులు చేయించాలని గ్రామ ప్రజలు కోరడం జరిగింది ఈ రోడ్డు ఇలాగే ఉంటే మరింత మంది వాహనదారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉన్నందున, అజిలాపూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకుడు సిద్దగోని రమేష్ గౌడ్ తన స్వంత ఖర్చులతో మట్టి పోయించి జేసీబీతో లెవల్ చేయించి రాకపోకలకు మార్గం సుగమం చేయించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కొప్పు.కృష్ణయ్య కాలె.తిరుపతయ్య కేశమోని గణేష్ గౌడ్, కొరుపూరు. కుమార్, కాలె.నరసింహ, కాలె.శ్రీశైలం, కాలె.రాములు, గునిగంటి. మహేష్, కాలె. వెంకటయ్య, కాలె. పెద్దవెంకటయ్య కేశమోని. పరమేష్,సల్వాది.బక్కయ్య తదితరులు పాల్గొన్నారు అదేవిధంగా అజిలాపూర్ గ్రామస్తులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ రమేష్ గౌడ్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు,

## బదిలీ పై వెళ్తున్న అధికారికి సన్మానం



**అగ్నిధార న్యూస్ గోదావరిఖని టౌన్ నవంబర్:08** కొత్తగూడెం ఏరియా జీకే ఓసి క్లిష్ట పరిస్థితిలో పీవోగా చార్జి తీసుకొని వికె ఓసి పర్మిషన్ రావడంలో ప్రధాన పాత్ర పోషించినటువంటి శ్రీ రమేష్ స్టార్ట్ చేసిన తర్వాత ట్రాన్స్ఫర్ నిమిత్తమై మణుగూరు ఓసి టు పిఓగా వెళుతున్న సందర్భంగా కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం డ్రైవర్ల విభాగం తరపున ఈరోజు ఘనంగా శాలువతో సత్కరించి వీడ్కోలు పలకడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీ శంకర్ ట్రెజరర్ విజయ్ కార్యవర్గ సభ్యులు డ్రైవర్లు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రామగుండం ఎమ్మెల్యే దంపతులు



**అగ్నిదారన్యూస్ గోదావరిఖని** శనివారం రోజున హైదరాబాద్ హైటెక్స్ నిర్వహించిన వివాహ వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ దంపతులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతి రెడ్డి మంజులల కుమార్తె రచన రెడ్డి అన్షుమన్ రెడ్డి వారి వివాహ వేడుకలో ముఖ్యమంత్రితో కలిసి పాల్గొని నూతన వధూవరుల నుఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సూపర్ బజార్ ను సందర్శించిన ఆర్జీ1 జియం



**అగ్నిధార న్యూస్, (రామగుండం):** సింగరేణి ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్ ఆకస్మికంగా సింగరేణి సూపర్ బజార్ ను సందర్శించారు.శనివారం సందర్శించిన జీఎం సూపర్ బజార్ లో స్టాక్,గోడౌన్,వస్తువుల విక్రయాలు,కౌంటర్ లో కొనుగోలు జరుగుచున్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు అమ్మకాలు లాభాలపై ఆరా తీశారు.జియం వెంట ఎఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య,బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సూపర్ బజార్ డియం తిరుపతి,డివై పియం వేణు,సీనియర్ పివో శ్రావణ్ ఉన్నారు.

# దౌర్జన్యంగా మా భూమిని లాక్కోవాలని ప్రయత్నం చేస్తున్నారు

### భూమి పై సర్వ హక్కులు మాకే ఉన్నాయి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామం గొల్లోనీ పల్లి శివారుకు చెందిన సర్వేనెంబర్ 237, 10 ఎకరాల 6 గుంటల భూమిపై సర్వహక్కులు మావేనని గోల్లోనిపల్లికి చెందిన రైతులు దేరం గుల సత్యనారాయణ, వెంకటయ్య, సాలయ్య,సత్తయ్య, యాదయ్య, యాదమ్మ,చిన్న జంగ య్యలు అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో రైతులు భూమిని రక్షించాలని ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తాతల కాలం నుండి వచ్చిన భూమిపై వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని,ప్రభుత్వ రికార్డులలో తరతరాలుగా మేమే ఉన్నాము.మా గ్రామానికి చెందిన కొందరు,ఇతర గ్రామాలకు చెందిన వారు కొందరు కలిసి,తప్పు డు పత్రాలు సృష్టించి భూ ములను లాక్కోవా లని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాభూమి చుట్టూ ఉన్న కడీలను ధ్వంసం చేసి మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మా భూమి జోలికి వస్తే అందరం కలిసి ఆత్మ హత్య చేసుకుంటామని అన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భరత్ గౌడ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భరత్ గౌడ్ మాట్లాడుతూ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మట్ట భరత్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పెన్నులు డిక్షనరీస్ అందజేశారు ఈ సందర్భంగా రాష్ట్రాని గడీల పాలన నుండి విముక్తి చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని విద్య ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని ప్రతి విద్యార్థి మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో రాణించాలని విద్యార్థులకు సూచించారు అవినీతి రహిత పాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు కార్యక్రమంలో మట్ట శివ గౌడ్, బాదేపల్లి అరుణ్, పుట్ట శివ సమీర్ సతీష్, అఫ్రోజ్, జీవన్, మల్లేష్, కుమార్, రఘు, అరవింద్, పాల్గొనడం జరిగింది.

# ఖని చౌరస్తా లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** శనివారం రోజున స్థానిక ప్రధాన చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక చౌరస్తాలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వలింగస్వామి, ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి హాజరై జన్మదిన కేకును వారి చేతుల మీదుగా కట్ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ… రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను అమలు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత కరెంటు 500 గ్యాస్ కలెక్షన్స్ సన్న బియ్యం 10 లక్షల రూపాయల ఆరోగ్య శ్రీ పథకాలను అమలు చేస్తూ మరియు రైతు భరోసా లాంటి సంక్షేమాలను దిగ్విజయంగా అమలు చేస్తూ పేదల పక్షపాతిగా నిలిచారు అంతేకాకుండా బీసీలకు న్యాయం చేయాలని సంకల్పంతో 42 శాతం రిజర్వేషన్ సాధించాలని అసెంబ్లీలో తీర్మానం చేయించడం జరిగింది మరియు ఎస్సీ వర్గీకరణ దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా నిలవడం జరిగింది సంక్షేమ సారధిగా రాష్ట్ర ప్రజల మన్ననలుపొందుతున్నటువంటి రేవంత్ రెడ్డి పక్షాన రాష్ట్ర ప్రజలు అండగా నిలవాలని కోరడంజరిగింది. ఈకార్యక్రమంలో దిటి బాలరాజు, గట్ల రమేష్, ఎండి ముస్తఫా, బొమ్మక రాజేష్, పెద్దల్లి ప్రకాష్, నాయిని ఓదెలు యాదవ్, సింహాచలం, ఉమాదేవి సాంబమూర్తి, మాలెం మధు,ఉల్లంగుల రమేష్, చుక్కల శ్రీనివాస్, ధోలికట్ట సతీష్, పంజా శ్రీనివాస్, దాసరి విజయ్, చెరుకు బుచ్చిరెడ్డి, గజాబింకర్ బాబు, శివ, గుడికందుల రవి, శ్రీనివాస్ రెడ్డి శోభ స్వప్న హవీద్ రమేష్ గడ్డం శ్రీనివాస్ దశరథం, భూషణ్ గౌడ్, తదితరులు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఘనంగా తుల్జా భవాని మాత బోనాలు

### అమ్మ వారికి బోనాలతో గిరిజన మహిళలు మాజీ ఉప సర్పంచ్ పాండు నాయక్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాలు మండలంలోని కానుగు భావి తండాలో శనివారం గిరిజన మహిళలు తుల్జా భవాని మాత బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తండాలో నూతనంగా నిర్మించిన ఆలయంలో అమ్మ వారిని ప్రతిష్ఠించి 16 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మహిళలు అమ్మవారికి బోనాలతో తండాలలో ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో,మాజీ ఉపసర్పంచ్ పాండు నాయక్, తండా పెద్దలు బిక్య నాయక్, లక్ష్మణ్, రాజు తండా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని హైదరాబాదులో వారి నివాసంలో నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, సంజీవ యాదవ్ పాల్గొన్నారు

## కడ్తాల్ మండల కేంద్రంలో ఘనంగా ముఖ్య మంత్రి జన్మదిన వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసిన గూడూరు భాస్కర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గురిగళ్ళ లక్ష్మయ్య, సత్యం, పోతుగళ్ల. అశోక్, లక్పతి నాయక్, జహంగీర్ అలీ, రాయికంటి భిక్షపతి,మంకీ శ్రీను, ఆజ్గర్ అలీ,రఘు లింగం, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ భానుకిరణ్, విజయ్ రాథోడ్, భారత్, సాయి శ్రీకాంత్, మహేష్,శివ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు యూనిఫామ్స్ పంపిణీ



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలో గల మెయిన్ స్టోర్ నందు పనిచేస్తున్న హౌస్ కీపింగ్ కాంటాక్ట్ కార్మికులకు కాంట్రాక్టర్ సున్నం ప్రవీణ్ యూని ఫార్మ్స్ అందజేయగా వాటిని శనివారం నాడు మెయిన్ స్టోర్స్ డీజీఎంరామకృష్ణ, సివిల్ సూపర్వైజర్ రాజేష్, యూనియన్ నాయకులు ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, స్టోర్ ఫిట్ సెక్రటరీ నాగయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్స్ సున్నం ప్రవీణ్,వైముకుందరావు మరియు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## అద్దె గదులు స్థానికులకే ఇవ్వాలి

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి**



పెద్దపల్లి పట్టణంలో వ్యాపార సముదాయాలు, వ్యక్తిగత గదుల ను స్థానికులకే అద్దెకు ఇవ్వాలని భవన యాజమాన్యాలు మార్వాడీ గో బ్యాక్ జెఎసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ సన్నీ, జిల్లా కన్వీనర్ పోలం సతీష్ యాదవ్, కో కన్వీనర్ కళ్ళేపల్లి రవి కోరారు. ఈ మేరకు పెద్దపల్లి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు మాదూరి వినోద్ కు శనివారం విజ్ఞాపన పత్రం అందజేశారు. పెద్దపల్లిలో మార్వాడీలకు ఇచ్చిన గదులను వాపస్ తీసుకుని స్థానికులకు ఇవ్వాలని కోరారు. తమ పోరాటానికి మద్దతు ఇచ్చి సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గద్దల వినయ్ కుమార్, బొడ్డుపల్లి రాంమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సిపిఐ బస్ జాతను విజయవంతం చేయండి- విజయ రాములు



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** గోపాల్పేట, రేవల్లి మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం గోపాల్పేట మండల కేంద్రంలో నిర్వహించారు. సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు పాల్గొని మాట్లాడుతూ ఖమ్మంలో జరుగు సిపిఐ 100 వసంతాల ముగింపు సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల గద్వాల జిల్లా కేంద్రం లొ ప్రారంభమైన బస్సుజాత ఈనెల 15న మధ్యాహ్నం 12 గంటలకు వనపర్తి జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని ఆ బస్సు జాత వనపర్తి జిల్లాలో పెబ్బేరు, వనపర్తి, కొత్తకోట, మదనాపురం, ఆత్మకూరు, అమరచింత తదితర మండలంలో సిపిఐ వందేళ్ళ పోరాట చరిత్రను ప్రచారం చేస్తూ అనంతరం నారాయణపేట జిల్లాకు వెళుతుందన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి జిల్లాలోని అన్ని గ్రామ శాఖల నుండి నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జాతను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జె చంద్రయ్య వనపర్తి నియోజకవర్గం కార్యదర్శి రమేష్ మండల కార్యదర్శిలు మంగలి శాంతయ్య, యూసుఫ్ నాయకులు తిరుపతయ్య, అంజి, తాహిర్, శేఖర్, కోటయ్య, బుచ్చన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** పెద్దపల్లి పట్టణంలోని, జండా చౌరస్తా వద్ద, పెద్దపల్లి శాసనసభ్యులు, చింతకుంట విజయ రమణారావు, జన్మదిన వేడుకలు, కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించారు. పెద్దపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్, భూతగడ్డ సంపత్ ఆధ్వర్యంలో, కేక్ కట్ చేసి, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని, ప్రముఖ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, ప్రత్యేకమైన పూజలు, అర్చనలు, చేశారు. జండా చౌరస్తా వద్ద, సయ్యద్ మస్రత్ ఆధ్వర్యంలో, అల్పాహారం, ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భగవంతుని ఆశీస్సులతో, ఎమ్మెల్యే పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, ప్రజలకు సహాయ సహకారాలు అందించే, శక్తి ప్రసాదించాలని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో, పట్టణ అధ్యక్షులు సురేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, ఈర్ల స్వరూప,జగదీష్, టి సుభాష్ రావు, నేతట్ల కుమార్, ఎరుకల రమేష్, అమ్రేష్, తిరుమల రావు, రంగు శీను, నాంసాని శ్రీనివాస్, బీమోజు సురేందర్, రమేష్ గౌడ్, కోట శ్రీనివాస్ గౌడ్, వెంకటేశం, ముక్కెర రాజేశం, మందల సత్యనారాయణ రెడ్డి, తిరుపతిరావు, శ్రీకాంత్, దేవానంద్ దేవరాజ్, మసూద్, అబ్బు, గుజ్జుల కుమార్, గులాం కాజా పాషా, అట్టే సమ్మయ్య, కుమ్మరి రవి, మారపాటి రవి, నల్లల సురేష్, నూగిల్ల, మల్లయ్య, నుగిళ్ళ వీరేశం, కర్రీ నరేష్, కొమ్ము శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావుల జన్మదినాన్ని పురస్కరించుకొని కొత్తపల్లి గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఎంచర్ల తిరుమలేష్, ప్రశాంత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి సుకూర్ ,దబ్బేట అనిల్,చాట్ల నరేష్, చెరుకు విద్యాసాగర్ రెడ్డి, కెక్కర్ల సతీష్,కలవేన సంపత్, బైరి సతీష్, పెర్క సంతోష్ జునువాల శ్రీనివాస్, కనుకుంట్ల సత్తయ్య, ఎలబోతారం శంకర్, నాగరాజు పల్లె రాజేశం, పల్లె అంజయ్య, ఈరవేన రాజేందర్, చాట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు

### యువసేన అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డి.

### .... బొకే, స్వీట్ శాలువాతో తో ఎమ్మెల్యేకు సన్మానం

**అగ్నిధారన్యూస్ హైదరాబాద్** పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు పుట్టినరోజు సందర్భంగా విజ్జన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డి శనివారం ఎమ్మెల్యేను హైదరాబాదులో కలిసి పుష్పగుచ్ఛం అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. స్వీటు తినిపించి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా అల్లం వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మరెన్నో పదవులు అలంకరించి, దేవుడి అనుగ్రహంతో చల్లగా జీవించాలని అన్నారు. నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షిస్తున్ననన్నారు.



# జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** ప్రజల కష్టాల నుంచి పుట్టిన గొప్ప నాయకుడు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి జన్మదిన పురస్కరించుకొని జూబ్లీ హిల్స్‌లో కల్వకుర్తి కాంగ్రెస్ ముఖ్య నేతలు తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకుడు కాసు శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పటిష్టమైన ప్రజాస్వామ్యం ప్రజల హక్కులకు రక్షణ సామాజిక న్యాయం సమాన అవకాశాలు ఆధునిక అభివృద్ధి. వీటిని ఈ దేశ ప్రజలకు అందించాలన్న గొప్ప నిర్ణయంతో ముందుకు సాగుతున్న దేశాధినేత రాహుల్ గాంధీకి అండగా సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ ప్రయాణం ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా ఈ జన్మదినం నుండి ఇంకా ముందుకు సాగాలని రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలందరి తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి,పడకల్ మాజీ ఉప సర్పంచ్ శ్రీశైలం,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసి దాసరి యాదయ్య, అవాంచ నరసింహా రెడ్డి, జగ్గారెడ్డి, పుట్టపాండు తదితరులు ఉన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యలపై వినతిపత్రం

**- సమస్యలు పరిష్కారం చేయకుంటే సమ్మెకు పిలుపు నిస్తాం**

**- సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్జీవన్ జిఎం ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించిన ఏటీసీ నాయకులు.**



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని టౌన్** సింగరేణిలో కార్మికులు పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని గుర్తింపు సంఘం ఎఐటియుసి నాయకులు ఆర్జీవన్ బ్రాంచ్ ఆధ్వర్యంలో జయం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్ కి వినతిపత్రం సమర్పించారు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి ఆరెల్లి పోశం పేర్కొన్నారు శనివారం సింగరేణి ఆర్జీవన్ జిఎం కార్యాలయం ఎదుట జరిగిన ధర్నా కార్యక్రమం అనంతరం వారు మాట్లాడుతూ. పెండింగ్లో ఉన్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కమిటీల పేరు మీద కాలయాపన చేయొద్దని వారు యాజమాన్యానికి డిమాండ్ చేశారు గుర్తింపు సంఘంగా ఏటీసీ గెలిచిన తర్వాత కార్మికుల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం కృషి చేస్తున్నప్పటికీ కొన్ని కార్మిక సంఘాలు గనులపై ఏఐటీయూసీ పైన చేస్తున్న సత్య ప్రచారాన్ని మానుకోవాలి అని అన్నారు మార్చి నెలలో నిర్వహించిన స్ట్రక్చర్ సమావేశంలో సంవత్సరానికి 150 మస్టర్లు తప్పనిసరి గా ఉండాలి అని నిబద్ధత తీసుకొస్తున్న క్రమంలో యాజమాన్యానికి దయచేసి యూనియన్ మద్దతుగా ఉండి కార్మికులను మోసం చేస్తున్నదని అసత్య ప్రచారం చేస్తున్న సంఘాలను కార్మికులు నమ్మవద్దని వారు పేర్కొన్నారు గతంలో కార్మికులకు సొంత ఇంటి పథకం పై సిఐటియు చేసిన సంతకాల సేకరణ వారి ఆస్తిత్వాన్ని కాపాడుకోవడానికి తప్ప దానివల్ల కార్మికులకు పెద్ద లాభం ఏమి లేదు అని వారు పేర్కొన్నారు ఈ సంఘం ప్రచార ఆర్భాటం ఎక్కువ పోరాటం తక్కువ అని వారు ఎద్దవ చేశారు అదేవిధంగా అయ్యేంటి సర్కార్ సంఘం ప్రభుత్వంపై యాజమాన్యంపై కార్మికుల సమస్యలను పరిష్కారం కోసం పోరాటాలు చేయరని కేవలం ఎఐటియుసి గుర్తింపు సంఘాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకుని కార్మికులను మోసం చేస్తున్నారని వారు పేర్కొన్నారు సింగరేణికి రావాల్సిన కోట్లాది రూపాయలు బకాయిలపై ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదని వారు విమర్శించారు కొత్త కనులు రాకపోవడం వల్ల సింగరేణిలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని దీనికి కారణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలేనని ఆరు ఆరోపించారు సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ పై చేస్తున్న తప్పుడు ప్రచారాలను కార్మికులు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు ఎప్పటికైనా కార్మికుల పక్షాన పోరాడేది ఏకైక సంఘం ఏఐటియుసి అని కార్మికులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోదని కార్మిక హక్కుల పరిరక్షణకు ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామన్నారు కార్మికుల సమస్యలపై గుర్తింపు సంఘం పిలుపునిచ్చే పోరాటాలకు కదిలి రావాలని వారు కార్మికులను కోరారు ముఖ్యంగా మెడికల్ బోర్డు గత ఏడు నెలల నుంచి నిర్వహించకపోవడం వలన కార్మికులు అనారోగ్య కారణం వలన కార్మికుల ఉద్యోగం చేయలేకపోవడంతో ఆర్థిక పరిస్థితులు కారణంగా కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతున్నారు అని వారు తెలిపారు వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా సొంత ఇంటి పథకం అమలు చేయాలని మారుపేరుల మీద ఉన్న విజిలెన్స్ కేసులు పరిష్కరించాలని వారి పిల్లలకు ఉద్యోగం ఇవ్వాలని అలవెంచులపై విధిస్తున్న ఇన్కమ్ టాక్స్ పోల్ ఇండియాలో మాదిరిగా యాజమాన్యమే భరించాలని డిమాండ్ చేశారు అలాగే డిస్మిస్ అయిన ఉద్యోగులకు మరోసారి అవకాశం కల్పించాలని సింగరేణి యాజమాన్యాన్ని గుర్తింపు సంఘం తో చర్చించకుండా 150 మాస్టారు సర్కులర్ నీ వెంటనే రద్దు చేయాలని దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలు జూనియర్ అసిస్టెంట్ పరీక్షలు ను నిర్వహించాలని మెడికల్ అండ్ ఫిట్ అయిన కార్మికుల పిల్లలకు ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న డిపెండెంట్ పిల్లలకు వెంటనే ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా కొత్తగూడెం బెంజైన పరిధిలో వీకే కోల్ మైన్ జెకె ఓపెన్ కాస్ట్ ఎక్స్టెన్షన్ పర్మనెంట్ ఉద్యోగులతోనే నడిపించాలని ఓవర్ మెన్ ప్రమోషన్ మైనింగ్ సర్దార్ లకి ( డిఎంహెచ్) ప్రమోషన్ కల్పించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు ఈ డిమాండ్లను యాజమాన్యం త్వరగా స్పందించి పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో కార్మికులందరూ ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు అవసరమైతే నిరోధక సమ్మెకు కూడా సిద్ధంగా ఉన్నామని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు సంకె అశోక్, మాదన మహేష్, రంగు శీను, ఎస్ వెంకట్ రెడ్డి, గండి ప్రసాద్, బోగ సతీష్ బాబు, ఆకునూరు శంకరయ్య, దొంత సాయన్న,ఏం చక్రపాణి సిద్ధమల్లు రాజు, సిద్రా మల్లికార్జున్ ,సయ్యద్ సోహెల్,చెప్యాల భాస్కర్,ఎఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఏం ఎ గౌస్, మానాల శ్రీనివాస్ ,పొన్నాల వెంకటయ్య , కారంపురీ వెంకన్న,గుర్రంప్రబుధాస్, గోడిశెల నరేష్,బండిమల్లేశ్, దాసరి శ్రీనివాస్ ,ఏం సత్యనారాయణ తొడుపునూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# పట్టించుకోని అధికారులు స్పందించని ఎమ్మెల్యే

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** మండల కేంద్రంలోని నవజీవన రీ క్రియేషన్ క్లబ్ వద్ద వివాదాస్పద నిర్మాణం పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు శనివారం 250 మందికి పైగా గ్రామస్తులు భారీగా చేరి రోడ్లపైకి వచ్చి నిరాశన వ్యక్తం తెలిపారు ఎమ్మెల్యే సార్ మీరైనా స్పందిస్తారా లేదా అంటూ ప్లకారులతో అసహనం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి గుల్ల చెన్నయ్య మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఉద్యోగుల సంఘం క్లబ్ లోనే నేను ఎన్నో పరాహిక నాటకాలను నేర్పాను తర్వాత వెటర్నరీ ఆస్మృతిని బదిలీ చేయడమే కాక బిల్డింగును కూడా కూల్ చేశారు. మా గ్రామ ప్రజలు సహనంతో తమ తప్పును సర్దిద్దుకోవాలని డిమాండ్ చేశారు మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కొత్త నర్సింలు మాట్లాడుతూ ఎల్ల తరబడి ఉన్న భవనాన్ని అక్రమంగా నాలా పర్మిషన్ ఇవ్వడం ఎలా ఊళ్లో ఎవరు లేరు అనుకున్నారా ఇష్టం వచ్చినట్లు ఇస్తే ఊరుకుంటారనుకున్నారా అని హెచ్చరించారు మంగంపేట్ మాజీ సర్పంచ్ గీతా పాండు మాట్లాడుతూ మండల కేంద్రంలో మహిళ సమైక్య బ్యాంక్ అవసరం ఉంది అందుకే మహిళలు పెద్ద ఎత్తున పోరాటంలో భాగ్యసమియులు కావాలని మహిళలను ఉత్సాహపరిచారు సామాజిక కార్యకర్త గోపాల్ మాట్లాడుతూ ఈ పోరాటం మహిళా సమైక్య న్యాయం జరిగే వరకూ ఆగదు అన్నారు తర్వాత గ్రామస్తులు బస్టాండ్ లో రోడ్డుపైకి వచ్చి ట్రాఫిక్ ని నిలిపి నిరాశన కొనసాగించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రాజేశ్వర్, గీతా పాండు, ఈ పవన్ కుమార్, బిజెపి మండల అధ్యక్షులు మూస నరసింహ, బిజెపి జిల్లా కురువ కృష్ణ,చిట్యాల నరేష్, కొత్త నరసింహులు, బస్తాలతో పాటు గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు..



# పీపీసీ సెంటర్ లు రేపటి లోగ ఓపెన్ చేయాలి





**రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తనిఖీ**

**అగ్నిధార న్యూస్** మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్, గండీడ్: హన్వాడ మండలాల్లో గల రైస్ మిల్లు ల తనిఖీ గండీడ్ మండలం లో గల కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసిన రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ దేశాయి పల్లి గ్రామం మహమ్మాదాబాద్ మండలం లో గల ఐకేపీ నుంచి నడుస్తున్న వరి కొనుగోలు కేంద్రం తనిఖీ చేసారు అక్కడ ఏపీఎం సిబ్బంది పాల్గొన్నారు మిగిలిన అన్ని పీపీసీ లు రేపటిలోగా ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మన జిల్లా లో సి ఎం ఆర్ డెలివరీ ఇప్పటికి 96% పూర్తి అయింది ఇంకా మిగిలిన 4% సంబందించిన 5 రైస్ మిల్లు లు 1)లక్ష్మి బాలాజీ 2) షిర్డీ సాయి 3) లక్ష్మి వెంకటేశ్వర 4) మంజునాథ 5) శ్రీ రామ హన్వాడ, మహమ్మదాబాద్, గండీడ్ మండలాల్లో గల రైస్ మిల్లు లను తనిఖీ చేశారు. రైస్ మిల్లు లు 24 గంటలు నడిపిస్తు సి ఎం ఆర్ త్వరగా పూర్తి చేయాలని రైస్ మిల్లుల యాజమాన్యం ని ఆదేశించారు అలాగే త్వరగా పూర్తి చేయించాలని ఆ మండలాల్ల సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ ఆదిత్య గౌడ్ కు బాధ్యత అప్పచెప్పారు. మరియు పైన పేర్కొన్న ఐదు రైస్ మిల్లు లు సీఎం ఆర్ పూర్తి చేయకుంటే ఖరీఫ్ 2025-26 వారికి అలాట్మెంట్ చేయొద్దని డి సి ఎస్ వో, డి ఎం సి ఎస్ లను ఆదేశించారు.అలాగే గండీడ్ మండలం లో గల కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేయడం జరిగింది అక్కడ గత వారం కింద కేజీబీవీ సందర్శించి గుర్తించి న సమస్యలు ఎంత వరకు పరిష్కారం అయ్యాయో అని పరిశీలన చేయడం జరిగింది, ఇంకుడు గుంత పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, అలాగే విద్యాలయం లో సీసీ కెమెరా ల పని తీరును పరిశీలన చేశారు. అలాగే విద్యార్థిని లు వేయడం చూసి వారిని ప్రశంసించారు. అలాగే వేపూర్ గ్రామం హన్వాడ మండలం లో గల ఎఫ్ పి షాప్ నెంబర్ 14 తనిఖీ చేయడం జరిగింది అక్కడ డీలర్ కు అతేంటిఫికెషయిన్ సర్టిఫికెట్ లేకపోవడం మరియు ఎఫ్ పి షాప్ గురించి బోర్డు కూడా సరిగ్గా లేకపోవడం చూసి డీలర్ కు షోకాస్ నోటీసు ఇవ్వాలని హన్వాడ తహసీల్దార్ ను ఆదేశించారు అక్కడ లబ్ధిదారులను బియ్యం బాగున్నాయ అని అడిగి తెలుసుకున్నారు.

# టీఆర్పీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర

### అధికారంలోకి వచ్చేది బీసీ రాజ్యాధికార పార్టీఏ...

### అగ్రవర్ణాల నాయకుల రాజకీయ సమాధులు కడతాం...

### జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు మహేష్ వర్మ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని వేమనపల్లి మండలంలో తెలంగాణ రాజ్యాధికారి పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలో భాగంగా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని తీన్మార్ మల్లన్న ఆదేశాలమేరకు మహేష్ వర్మ అధ్యక్షతన, జిల్లా కార్యదర్శి రాంటెంకి శ్రీనివాస్, జిల్లా నాయకులు గ్రామ పర్యటనలు మొదలు పెట్టారు. అగ్రవర్ణాల రాజకీయ నాయకుల స్వార్థ రాజకీయాలకు ఇటీవలే ఆత్మహత్య చేసుకున్న బిజెపి మండల అధ్యక్షుడు ఏట మధుకర్ ఇంటి నుంచే ఈ చైతన్య యాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మహేష్ వర్మ తెలిపారు. ఏట మధుకర్ కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.అగ్రవర్ణ రాజకీయ ఆధిపత్యానికి, వారి ఆగడాలకు బలి అవుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, నాయకులకు ధైర్యం అందించేందుకు, అగ్రవర్ణ రాజకీయ నాయకుల రాజకీయ భవిష్యత్ కి రాజకీయ సమాధులు కడతామని మహేష్ వర్మ అన్నారు. వేమనపల్లి మండలంలోని 33 గ్రామాలు తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు, పడుగు బలహీన వర్గాల కోసమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ పనిచేస్తుందని, ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించే విధంగా పనిచేస్తుందని అన్నారు, మండలంలో ఉన్న స్థానిక ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలు అగ్రవర్ణాల నాయకులకు , పార్టీలకు భయపడేది లేదని స్పష్టం చేశారు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీన్మార్ మల్లన్న అధ్యక్షతన ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న వాటిని పరిష్కరించే దిశగా జిల్లాలో పనిచేస్తుందని, ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించే విధంగా పనిచేస్తానని అన్నారు, రానున్న రోజుల్లో ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోటీ చేసి అగ్రవర్ణాల పార్టీలను ఓడ గొట్టి, బహుజనుల రాజ్యాధికారం సాధించే విధంగా తెలంగాణ రాజ్యాధికారి పార్టీ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎండి లతీఫ్, జిల్లా నాయకులు బందారు చిరంజీవి, దాస్యపు దీపక్, పడాల శివతేజ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో అధికార ఉన్మాదం

**ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**అడిషనల్ కలెక్టర్ ను సస్పెండ్ చేయాలి**

**కూల్చివేతలపై న్యాయ పోరాటం చేస్తాం**

**బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల**




**అగ్నిధార న్యూస్,(రామగుండం):** రామగుండంలో ఎమ్మెల్యే అధికార ఉన్మాదాన్ని ప్రయోగిస్తున్నారని బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి మండల సంధ్యారాణి ఆ పార్టీ నాయకులు కొండపర్తి సంజీవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల వారు మాట్లాడారు. రామగుండం ఎమ్మెల్యే కనుసన్నల్లోనే 46కు పైగా దేవాలయలను కార్పొరేషన్ సిబ్బంది కూల్చివేశారని ఆరోపించారు.హిందూ దేవాలయాలను తమ పార్టీ ప్రయోజనాలకు వాడుకుంటూ గుడి నిర్మాణాలను ఏటీఎంలా మార్చుకున్నారని ఆక్షేపించారు. గుడి పేరుతో దోపిడీ జరుగుతోందని చెప్పకనే చెప్పారని ఎద్దేవా చేశారు.ఎన్నికల అఫిడవిట్లో రూ.కోటి పైగా అప్పు,4కోట్ల ఆస్తులు ఉన్నాయని ఎమ్మెల్యే స్వయంగా పేర్కొన్నప్పటికీ,ఇప్పుడు పవర్ హౌస్ వద్ద నిర్మించనున్న దేవాలయానికి రూ.25 కోట్ల ఎలా వచ్చాయని ప్రశ్నించారు.హిందువుల మనోభావాలను దెబ్బ తీసేలా వ్యవహరించిన ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పాలని, బాధ్యులైన అడిషనల్ కలెక్టర్ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.గుడుల కూల్చివేత ఘటనల్లో కార్పొరేషన్ అధికారులు ప్రత్యక్షంగా ఉన్నారని,ఈ విషయంపై కేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్తామని, హైకోర్టుకు వెళ్లి న్యాయపోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ బినామీలు గుడుల కూల్చివేతలు అధికారుల వల్లే ఈ ఘటనలు జరిగాయని చెప్పడం అసత్యమన్నారు.అధికారులు ఎమ్మెల్యే ఆజ్ఞతోనే ఈ చర్యలకు పాల్పడ్డారని తెలిపారు.ఆయన కనుసైగల్లోనే పోలీసులు,కార్పొరేషన్ అధికారులు వ్యవహరిస్తున్నా రని మండిపడ్డారు.అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గుడుల కూల్చివేత ఘటనను ఇంతటితో విడిచిపెట్టేది లేదని స్పష్టం చేశారు.అధికారిక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సతీమణి పాల్గొనడమేంటని ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో ఈ నాయకులు మేరుగు హనుమంత్ గౌడ్,కోమల్ల మహేష్ జక్కుల నరహరి,గుండబోయిన భూమయ్య అపర్ణ సుభాష్ రాజయ్య శ్యాంప్రసాద్ హరీష్,కోడూరు రమేష్ పాల్గొన్నారు

# బ్రిడ్జి పనులు వెంటనే పూర్తి చేయాలి



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** పెద్దపల్లి కునారం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి సంవత్సరాల తరబడి నిర్లక్ష్యానికి గురవుతుందని పనులు వేగవంతం చేయడంలో పాలకులు విఫలం అయ్యారని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శనివారం బిజెపి శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు.బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు బిజెపి పెద్దపల్లి పట్టణ మండల అధ్యక్షులు పెంజర్ల రాకేష్ వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో, కూనరం రోడ్డులో పెద్దపల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ వెళ్లే మార్గంలో ఉన్న రైల్వే గేట్ పై నిర్మిస్తున్న రైల్వే ఫ్లైఓవర్ పనులు సర్వీస్ రోడ్ల మరమ్మతుల నిర్లక్ష్యానికి గురి అయ్యాయి అంటూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కూనారం రోడ్ లో పెద్దపల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ వరంగల్ వెళ్లే దారి మార్గంలో రైల్వే లైన్ల కారణంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తొమ్మిది సంవత్సరాల క్రితం కేంద్ర బిజెపి ప్రభుత్వం మొదలు 70 కోట్లు తర్వాత 90 కోట్లు మంజూరు చేసిందన్నారు. తర్వాత పనులు చేపట్టే కాలానికి 130 కోట్లు బడ్జెట్ ప్రకటించడం జరిగినది అన్నారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా పనులు వేగవంతం కాలేదు అన్నారు. హాస్పిటల్ ఎమర్జెన్సీ కేసుల విషయంలో అనేకమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుత ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పనుల విషయంలో పట్టించుకోక పోవడం వల్ల పనులు నత్తనడకన సాగుతున్నాయి అన్నారు, రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ సర్వీస్ రోడ్ల విషయంలో పట్టించుకోని కారణంగా రోడ్లపై గుంతలు దుమ్ము ధూళితో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే స్పందించి రైల్వే ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేయించాలని అలాగే సర్వీస్ రోడ్ల మరమ్మత్తులు చేయించాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శిలారపు పర్వతాలు తంగెడ రాజే శ్వరరావు పోల్సాని సంపత్ రావు కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షులు చిలివేరి సంపత్ కావేటి రాజగోపాల్ మేకల శ్రీనివాస్ వొల్లే తిరుపతి రాజాం మహంత కృష్ణ ఎర్రోళ్ల శ్రీకాంత్ ఆడెపు రమేష్ శ్రీనివాస్ రెడ్డి పట్టణ మండల ప్రధాన కార్యదర్శిలు గుడ్ల సతీష్ బోలవేన సురేందర్ దాసరి కృష్ణ ఉపాధ్యక్షులు శివయ్య గౌడ్ సబ్బు మల్లయ్య కార్యదర్శులు పోగుల రాజు మహేష్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక:

## బ్రాహ్మణ సంఘాలు కాంగ్రెస్కు మద్దతు


**ఆల్ ఇండియా ప్రైవేట్ బ్రాహ్మణ ఫెడరేషన్ శ్రీనివాస్**

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో ఆల్ ఇండియా ప్రైవేట్ బ్రాహ్మణ ఫెడరేషన్ ప్రతినిధులు ఈరోజు ప్రెస్ మీట్ నిర్వహించి, కాంగ్రెస్ పార్టీకి అధికారిక మద్దతు ప్రకటించారు. నియోజకవర్గ అభివృద్ధి, భవిష్యత్ అవకాశాలు, సామాజిక న్యాయం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఫెడరేషన్ సెక్రటరీ తులసి శ్రీనివాస్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ అభివృద్ధి బాటలో ముందుకు వెళ్లాలంటే, బ్రాహ్మణుల ఐక్యత, సంఖ్య రాజకీయంగా ప్రతిఫలించాలంటే ఈసారి 'హస్తం' గుర్తుకే ఓటు వేయాలి. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వాన్ని బలోపేతం చేయాలి," అని పేర్కొన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించిన ఆయన, బ్రాహ్మణులకు భవనం నిర్మించినా, అది నిజంగా బ్రాహ్మణులకు వినియోగం కానీయకుండా ప్రభుత్వ ఆధీనంలోనే ఉంచేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలతో పాటు బ్రాహ్మణులను కూడా సమానంగా ఆదుకుంటోంది," అని అన్నారు. ఉపఎన్నిక సిట్టింగ్ ఎమ్మెల్యే ఆకస్మిక మరణం వల్ల జరుగుతుందని గుర్తు చేసిన ఫెడరేషన్ నేతలు, ఇంకా మూడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగనున్న నేపథ్యంలో బ్రాహ్మణులకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం, అవకాశాలు సిద్ధమవుతాయని అభిప్రాయపడ్డారు. జూబ్లీహిల్స్ ప్రజలు, ముఖ్యంగా బ్రాహ్మణ సోదరులు ? 11వ తేదీన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్కు ఓటేసి గెలిపించాలని అన్నారు.

## 79ప్రభుత్వ భూమిపై విచారణ జరిపి ంచండి.

**దూరాక్రమనకు గురైతే స్వాధీనపరుచుకోవాలి**

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



**జగిత్యాల :** జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద సర్వే నెంబర్ 136లో ప్రభుత్వ భూమి దురాక్రమనకు గురైనట్లు వస్తున్న ఆరోపణలపై విచారణ జరిపి తగు చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారు. జగిత్యాల పట్టణము కొత్త బస్ స్టాండ్ వద్ద సర్వే నెంబర్ 138 తో పాటుగా, ఇతర సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూమి దురాక్రమనకు గురైనట్లు అనేక ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఆ స్థలంలో ప్రస్తుతం అనేక రకాలు వ్యాపారాలు, పెట్రోల్ బంక్, బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత స్థలం విషయంలో అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో విచారణ జరిపించి, ఇందులో ప్రభుత్వ భూమి దూరాక్రమనకు గురైనట్లయితే, వెంటనే స్వాదీనపరుచుకునే చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ కు రాసిన లేఖలో సూచించారు. కాగా 100 కోట్లకు పైగా విలువ చేసే ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం అయిన విషయాన్ని ఇటీవల మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రభుత్వానికి లేఖ రాయడం జగిత్యాలలో రసవత్తర రాజకీయానికి తెరలేపింది

## ఐలయ్య కుటుంబానికి

## టీచర్లు, ఎస్టియూ సంఘ చేయూత

**ఎన్నికల ఎక్స్ గ్రేషియా మంజూరు చేయాలని వినతి**



**జగిత్యాల :** పెగడపల్లి మండలం నామాపురం ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయుడు సెప్టెంబర్ 26 న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణకు హాజరైన సందర్భంలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మరణించడం జరిగింది . ఈ సందర్భంగా నిరుపేద నేపథ్యం ఉన్న ఐలయ్య కుటుంబాన్ని ఆదుకోవడానికి జిల్లాలోని పలువురు ఉపాధ్యాయులు, ఎస్టియు ఉపాధ్యాయ సంఘం తమ వంతు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు.మండల ఉపాధ్యాయులు రూపాయలు 70 వేయిల రూపాయలు, జిల్లా పరిషత్ నామాపూర్ ఉపాధ్యాయులు 50 వేలు, జిల్లాలోని తెలుగు పండితులు ఒక లక్షా రూపాయలు, తాజాగా స్టేట్ టీచర్స్ యూనియన్ ( ఎస్టియు) సంఘ సభ్యులు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్టియు జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్ , పాలేపు శివరామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్న సమయంలోనే ఐలయ్య గుండెపోటుకు గురైనందున ఎన్నికల ఎక్స్ గ్రేషియా ( పరిహారం) మంజూరు చేసి ఐలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర కౌన్సిలర్లు మచ్చ శంకర్, రాష్ట్ర కార్యదర్శి సీర్ణంచ రవీందర్,పెగడపెల్లి , ఎండపల్లి మండలాల అధ్యక్షులు అందె కిరణ్ కుమార్, గాలెటీ శ్రీనివాస్ రెడ్డి , జిల్లా నాయకులు ప్రవీణ్, ఉన్నారు. మరణించిన ఉపాధ్యాయుడు ఐలయ్య కు భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు..

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల :** రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని బాలానగర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పీఏసీఎస్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు.ముందుగా రైతులు కొనుగోలు కేంద్రంలో పోసుకున్న ధ్యానం కుప్పలను పరిశీలించి, ధాన్యం ఎప్పుడు తీసుకువచ్చారు? స్థానికంగా కల్పించిన వసతులపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా లో ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో మొత్తం 238 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు 48,325 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రామక్రిష్ణ, అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.




## ‘చికిరి చికిరి’ సంచలనం

# 24 గంటల్లోనే ఇండియన్ రికార్డ్స్ బ్రేక్..!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ %-% బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ బడ్జెట్ చిత్రం ‘పెద్ది’ ఇప్పటికే మొదటి లుక్, గ్లింప్స్‌తోనే అంచనాలు మించేశాయి. తాజాగా రిలీజ్ అయిన ‘చికిరి చికిరి’ లిరికల్ సాంగ్ మాత్రం అక్షరాలా సంచలనం సృష్టిస్తోంది. శుక్రవారం విడుదలైన ఈ సాంగ్ 24 గంటల్లోనే 46 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి, ఇండియన్ సినిమా చరిత్రలోనే అత్యధిక వ్యూస్ అందుకున్న పాటగా కొత్త రికార్డు నెలకొల్పింది. కేవలం 13 గంటల్లోనే 32 మిలియన్ల వ్యూస్ సాధించడం మరో విశేషం. ఈ మాస్ బీట్‌కి సంగీతాన్ని అందించింది ఆస్కార్ అవార్డు గ్రహీత ఏ.ఆర్. రెహమాన్. ఆయన స్వరాలతో పాటకు కొత్త లెవెల్ ఎనర్జీ వచ్చింది. మోహిత్ చౌహాన్ గాత్రం, బుచ్చిబాబు సాహిత్యం, రెహమాన్ సంగీతం కలసి ప్రేక్షకులను ఊపేస్తున్నాయి. ‘చికిరి చికిరి’లో రామ్ చరణ్ ఎనర్జీకి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఆయన వేసిన మాస్ హుక్ స్టెప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. హీరోయిన్ జాన్వీ కపూర్ సోయగాలు, స్టైలిష్ లుక్స్‌తో ఈ పాటకు మరింత అందాన్ని చేర్చాయి. మెగా అభిమానులకే కాకుండా, మ్యూజిక్ లవర్స్‌కి కూడా ఇది ఓ విజువల్ ఫీస్ట్‌గా మారింది. ఈ సాంగ్ విజయంతో ‘పెద్ది’పై అంచనాలు మరింతగా పెరిగిపోయాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సినిమా రేంజ్‌ను మార్చేశాయంటే అతిశయోక్తి కాదు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. మార్చి 27, 2026న ఈ భారీ పాన్ ఇండియా మూవీ థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన చికిరి చికిరి పాటను ‘మోహిత్ చౌహన్’ పాడారు. నవంబర్ 7న విడుదలైన ఈ పాటకు ఆడియన్స్ నుంచి క్రేజీ రెస్పాన్స్ వచ్చింది. పక్కా రూరల్ బీట్ తో రహమాన్ అందించిన మ్యూజిక్ కి ఆడియన్స్ తెగ ఫిదా అయ్యారు. సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఈ పాట వైబ్స్ వినిపిస్తున్నాయి. ఆలాగే, పాటలో రామ్ చరణ్ వేసిన గ్రేస్ ఫుల్ స్టెప్స్, జాన్వీ అందాలు అయితే నెక్స్ట్ లెవల్ అనే చెప్పాలి. దీంతో, ఈ పాటను రిపీట్ మోడ్లో వినేస్తున్నారు ఆడియన్స్. అయితే, ఈ నేపథ్యంలోనే సరికొత్త రికార్డ్స్ క్రియేట్ చేస్తోంది చికిరి సాంగ్. పెద్ది సినిమా నుంచి వచ్చిన మొదటిపాటకే ఈ రేంజ్ లో రెస్పాన్స్ రావడం పట్ల పెద్ది మేకర్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే మెగా ఫ్యాన్స్ కూడా హ్యాపీ ఫీలవుతున్నారు.




# నా ప్రియుడి కోసం తూటాకైనా ఎదురెళ్తా..

సోషల్ మీడియాలో ది గర్ల్‌ఫ్రెండ్ సినిమా టాక్ చూస్తుంటే రష్మిక మందన్నా ఖాతాలో మరో హిట్టు పడినట్లే కనిపిస్తోంది! మొన్నటివరకు థామా, ఇప్పుడు ది గర్ల్‌ఫ్రెండ్‌తో మంచి జోష్ మీదుంది. వీటన్నింటికన్నాముందు విజయ్ దేవరకొండ తో ఎంగేజ్‌మెంట్ న్యూస్‌తో వార్తల్లోకెక్కింది. తాజాగా ఓ చిట్‌చాట్‌లో తన భాగస్వామికి ఉండాల్సిన లక్షణాల గురించి మాట్లాడింది రష్మిక. ‘నిజాయితీగా చెప్పాలంటే నా భాగస్వామికి నన్ను లోతుగా అర్థం చేసుకునే శక్తి ఉండాలి. ప్రతి విషయాన్ని నావైపు నుంచి ఆలోచించి అవగాహన చేసుకోగలగాలి. పరిస్థితులను దాటుకుంటూ అన్నింటినీ అర్థం చేసుకుంటే చాలు. మనిషి మంచివాడై ఉండాలి. నాకోసం యుద్ధం చేయడానికి కూడా వెనుకాడనివాడై ఉండాలి. అలాంటి మనిషి కోసం నేను తూటాకైనా ఎదురెళ్తాను’ అని రష్మిక చెప్పుకొచ్చింది. డేటింగ్, పెళ్లి గురించి మాట్లాడుతూ.. యానిమేషన్ క్యారెక్టర్ నరుటోతో డేట్‌కు వెళ్తా.. విజయ్ దేవరకొండను పెళ్లి చేసుకుంటా.. అని చెప్పుకొచ్చింది. రష్మిక- విజయ్ అక్టోబర్‌లో నిశ్చితార్థం చేసుకున్నారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించనప్పటికీ పరోక్షంగా దానిగురించి మాట్లాడుతూనే ఉన్నారు. వీరి పెళ్లి వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఉండనున్నట్లు తెలుస్తోంది. వీళ్లిద్దరూ గీతా గోవిందం, డియర్ కామ్రేట్ చిత్రాల్లో జంటగా నటించారు.

# అతిపెద్ద ప్లాట్‌ఫాం.. ఎస్ఎస్ఎంబీ 29 ఈవెంట్ కోసం జక్కన్న ప్లాన్ అదిరిందంతే..!




గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి మహేశ్ బాబు కలయికలో రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 గ్లోబ్ ట్రోటర్‌గా ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో ఆఫ్రికన్ అడ్వెంచరస్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమారన్ మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే రిలీజ్ చేసిన పృథ్వీరాజ్ సుకుమారన్ పోస్టర్ వైరల్ అవుతోంది. జక్కన్న టీం ప్రస్తుతం క్లైమాక్స్ షూట్‌లో బిజీగా ఉన్నట్టు సమాచారం. కాగా ఎస్ఎస్ఎంబీ 29 టీం రామోజీఫిలింసిటీలో టైటిల్ లాంచ్ ఈవెంట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. తాజా టాక్ ప్రకారం ఈవెంట్‌ను ఇదివరకెన్నడూ లేని విధంగా ప్లాన్ చేస్తోంది రాజమౌళి టీం. ఎస్ఎస్ఎంబీ 29 టైటిల్ లాంచ్ ఈవెంట్ ప్లాట్‌ఫాంను 130 అడుగుల వెడల్పు, 100 అడుగుల ఎత్తులో ఉండే విధంగా నిర్మిస్తున్నారట. ఇప్పటిదాకా ఏ సినిమా ఈవెంట్‌కు లేని విధంగా జక్కన్న తొలిసారి ఈ స్థాయిలో గ్రాండ్ ప్లాన్ చేస్తూ అభిమానులు, మూవీ లవర్స్‌కు ముందే చెప్పినట్టుగా విజువల్ ట్రీట్ ఇవ్వబోతున్నాడని అర్థమవుతోంది. హైదరాబాద్ శివారులోని రామోజీ ఫిలింసిటీలో నవంబర్ 15న సాయంత్రం 6 గంటల నుంచి గ్రాండ్ ఈవెంట్ షురూ కానుంది. ఈవెంట్ నేపథ్యంలో హైదరాబాద్‌లో ల్యాండ్ కూడా అయింది ప్రియాంకా చోప్రా. ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. రెండు పార్టులుగా రాబోతున్న ఈ చిత్రాన్ని 2027, 2029లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.




# ‘సైకో సిద్ధార్థ’గా నందు.. ఇవేం బూతులు!

టాలీవుడ్ నటుడు నందు, యామిని భాస్కర్ జంటగా నటిస్తున్న సినిమా ‘సైకో సిద్ధార్థ’.. అడల్ట్ కామెడీతో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి తాజాగా టీజర్ విడుదల చేశారు. దర్శకుడు వరుణ్ రెడ్డి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో యామిని భాస్కర్, ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రి, మౌనిక వంటి వారు నటిస్తున్నారు. నిర్మాత శ్యామ్ సుందర్ రెడ్డితో పాటు నందు కూడా ఈ చిత్ర నిర్మాణంలో భాగస్వామిగా ఉన్నారు. తాజాగా విడుదలైన టీజర్‌ను చూస్తుంటే పూర్తిగా యూత్‌ను టార్గెట్ చేసుకుని తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఎక్కువగా బూతులతోనే టీజర్‌ను నింపేశారు. డిసెంబర్ 12న థియేటర్స్‌లోకి సైకో సిద్ధార్థ రానున్నాడు.




# ఓటీటీలో ‘కె- ర్యాంప్’.. అధికారిక ప్రకటన

టాలీవుడ్ నటుడు కిరణ్ అబ్బవరం నటించిన ‘కె- ర్యాంప్’ ఓటీటీలోకి రానుంది. ఈమేరకు అధికారికంగా ప్రకటన వచ్చేసింది. దీపావళి పండుగ కానుకగా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయం అందుకుంది. ఇందులో యుక్తి తరేజా, నరేష్ వీకే, సాయి కుమార్, కామ్నా జెఠ్మలానీ తదితరులు నటించారు. తొలిసారిగా డైరెక్టర్‌గా ఛాన్స్ దక్కించుకున్న జైన్స్ నాని ప్రేక్షకులను మెప్పించాడు. ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రాన్ని రాజేష్ దండా, శివ బొమ్మకు నిర్మించారు. ‘బుర్రపాడు ఎంటర్‌టైనర్’ అంటూ ‘కె- ర్యాంప్’ పోస్టర్‌ను ఆహా తెలుగు ఒక పోస్టర్ విడుదల చేసింది. నవంబర్ 15న ఓటీటీలో స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారికంగా ప్రకటించింది. బాక్సాఫీస్ వద్ద ఈ మూవీ రూ. 50 కోట్ల మార్క్‌ను చేరుకుంది. రాజశేఖర్ నటించిన ఆయుధం సినిమాలోని ‘ఇదేమిటమ్మా మాయ మాయ.. మైకం కమ్మిందా.. ఆ ఇంద్రలోకం నిన్ను నన్ను.. ఏకం కమ్మందా’ అనే సాంగ్‌ను కె ర్యాంప్‌లో రీక్రియేట్ చేసి మెప్పించారు. ఈ ఏడాదిలో షోషల్‌మీడియాను షేక్ చేసేలా చాలామంది రీల్స్ చేశారు. గతేడాది దీపావళికి ‘క’ సినిమాతో హిట్ అందుకున్న కిరణ్ అబ్బవరం... ఈ దీపావళికి ‘కె - ర్యాంప్’తో మరో విజయాన్ని దక్కించుకున్నారు. కుమార్ అబ్బవరం(కిరణ్ అబ్బవరం) రిచ్ కిడ్. ఎంసెంట్ ఫెయిల్ అవ్వడమే కాకుండా రోజు తాగుతూ..చిల్లరగా ప్రవర్తిస్తుంటాడు. కొడుకు మీద ప్రేమతో నాన్న(సాయి కుమార్) ఒక్క మాట కూడా అనలేకపోతాడు. జ్యోతిష్యుడు సలహాతో మెడిసిన్ చదివించేందుకు కొడుకును కేరళకు పంపుతాడు. అక్కడ కూడా ఇలాగే తాగుతూ ఎంజాయ్ చేస్తున్న కుమార్.. తొలి చూపులోనే క్లాస్‌మేట్ మెర్సీ(యుక్తి తరేజా)తో ప్రేమలో పడతాడు. మెర్సీ కూడా కుమార్‌ని ఇష్టపడుతుంది. ఇద్దరి ఫ్యామిలీకీ వీరి ప్రేమ విషయం చెప్పి పెళ్లి చేసుకోవాలనుకుంటారు. అదే సమయంలో మెర్సికి అరుదైన వ్యాధి పోస్ట్ ట్రామాటిక్ స్టెస్ డిజార్డర్ ఉందనే విషయం తెలుస్తుంది. ఆమెకు ఉన్న వ్యాదితో కుమార్‌కు ఎలాంటి ఇబ్బందులు ఎదురయ్యాయి? మెర్సీకి ఆ వ్యాది ఎలా సోకింది? దాని పరిష్కారం కోసం కుమార్ ఏం చేశాడు? ఈ కథలో నరేశ్ పాత్ర ఏంటి అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com